స్థాపితము 1926 రిజిస్టర్ నెం.ఎ.92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం.ఏ

సంపుటి 15 సంచిక 159 *** హైదరాబాద్ మంగళవారం 19-6-1962 *** 4 పేజీలు 7 నయాపైసలు

బోడులబండ గ్రామం పూర్తిగా దగ్ధం

మధిర, జూన్ 18: నేటి ఉదయం ఖమ్మానికు 18 మైళ్ళ దూరంలో ఉన్న బోడులబండ గ్రామంలో అగ్నిప్రమాదం సంభవించి మొత్తం గ్రామం దగ్ధమైంది. ఖమ్మంనుండి అగ్ని నిర్వాపకదళం వెళ్ళిందికాని అప్పటికే ఇళ్ళు మసిఅయిపోయాయి. ప్రాణనష్టమేమీ జరగలేదు. ఈ ప్రమాదానికి సంబంధించిన ఇతర వివరాలు నష్టం అంతనా తెలియరాలేదు.

దక్షిణ రొడీషియాపై 19 రాజ్యాల తీర్మానం

న్యూయార్కు, జూన్ 19: దక్షిణ రొడీషియాను గురించిన ముసాయిదా తీర్మానాన్ని సమితి ప్రత్యేక పెట్టడంలో ఇండియా కూడా కలతో పాటు సంతకాలు చేసింది. సమితి సమావేశం నేడు ప్రారంభమయినప్పుడు తీర్మాన ప్రతిపాదక రాజ్యాలమంది ఘోడాన్ పైకొలిగినట్లు ఇండియా, ఐక్య అరబ్ రిపబ్లిక్‌లు చేరినట్లు తెలుపబడింది; కొంత సేపటికి మారిటానియా, నిగర్‌లు కూడా చేరాయి. కాగా తీర్మాన ప్రతిపాదక రాజ్యాల సంఖ్య ఇప్పుడు 19.

పరప్రమేయంలేకుండా అణ్వస్త్ర నిషేధానికి మార్గం త్రొక్కండి

ఎర్రగడ్డలో 15 పడకలుగల ఉద్యోగుల ప్రభుత్వ ఫీవరు ఆసుపత్రికి 18 వ తేదీన ముఖ్యమంత్రి శ్రీసంజీవ రెడ్డి శంకుస్థాపన జరిపారు.

అగ్రరాజ్యాలకు ప్రధాని (శ్రీ నెహ్రూ పిలుపు

అణ్వస్త్ర వ్యతిరేక సదస్సు ముగింపు

న్యూఢిల్లీ, జూన్ 18

అణ్వస్త్ర సంపత్తిగల ఏ అగ్రరాజ్యమైనాసరే రెండో ప్రమేయం పెట్టుకోకుండా సొంతంగా స్వోమైన అణ్వస్త్ర ప్రయోగాలను నిషేధించుటని నిరాయుధీకరణకు ప్రాతిపదికగా సత్వర చర్య తీసుకోవలసిందని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు విజ్ఞప్తి చేశారు ఆసియా, ఆఫ్రికా, ఐరోపాల్లో అణు విరహిత ప్రాంతాల ఏర్పాటు ప్రస్తుత తీవ్రత తగ్గింపునకు దోహదపడగలదన్నారు. సొంతంగా నిరాయుధీకరణకు పూనుకోవడంకన్న సొంతంగా అణ్వస్త్ర ప్రయోగ నిషేధానికి పూనుకోవడం తేలిక అని శ్రీ నెహ్రూ వివరించారు.

మూడు దినాలుగా ఢిల్లీలో గాంధీ శాంతి నిధి ఆధ్వర్యాన సాగుతున్న అణ్వస్త్ర వ్యతిరేక సదస్సు నేడుముగిసింది. చిట్టచివరకు శ్రీ నెహ్రూ ప్రసంగిస్తూ అగ్రరాజ్యాలకు పైవిజ్ఞప్తి చేశారు. అణ్వస్త్ర ప్రయోగవ్యతిరేక అభిప్రాయ సమీకరణకు యీసదస్సు ఒక చిన్న ప్రయత్నమని శ్రీ నెహ్రూ అన్నారు.

ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో అణ్వస్త్ర నిషేధాన్ని అణ్వస్త్ర [illegible] సదస్సు తీర్మానాలు నిషేధాన్ని సాధించేందుకు పిలుపునిచ్చిన దేశాల సహాయసహకారాలతో తీర్మానం తేవడానికి ఇండియా కృషిచేయాలని యీ సదస్సు ప్రకటించింది. నేడు ఉప రాష్ట్రపతి డా॥ జాకీర్ హుసేన్ అమెరికా, రష్యా, ఫ్రాన్స్, లెబనాన్, జపాన్, జర్మనీ, ఇటలీ, ఫిలిప్పీన్లు బ్రిటన్ ప్రతినిధులుకూడా ప్రసంగించారు. సొంతంగానైనా సరే ప్రయోగాల నిషేధానికి పూనుకోవాలనే ప్రతిపాదనను బలపరుస్తూ న్యూయార్క్ నుండి శ్రీ మీనన్ సందేశం పంపారు.

అణ్వస్త్ర ప్రయోగాల్ని నిలిపివేసి ఇక అస్త్రాల్ని ఉత్పత్తి చేయకుండా ఉన్న అస్త్రాల్ని నాశనం చేయాలని ఆయా దేశాధిపతులను ఒప్పించడానికి ఉన్నత ప్రతినిధి వర్గాన్ని మాస్కో, వాషింగ్టన్, లండన్, పారిస్‌లకు పంపాలని సదస్సు సూచించింది.

సమితిలోని వివిధ దేశాల ప్రతినిధుల్ని తొలివారి నిరాయుధీకరణ సమావేశ ప్రతినిధుల్ని కూడా యీ ప్రతినిధివర్గం కలవాలని పేర్కొన బడింది. అణ్వస్త్ర నిషేధానికై ప్రపంచ వ్యాప్తంగా సంతకాల ఉద్యమం ప్రారంభించాలని కూడా సూచించబడింది.

గాంధీజీ అభిమానగీతం ఆలాపనతో సదస్సు ముగిసింది.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య యీనెల 17 వ తేదీన హైదరాబాద్‌కు వచ్చినప్పుడు కేగంపేట విమానాశ్రయంలో సర్ దేశముఖ్ శ్రీరాజా బొకడముకుందరావు (చిత్రంలో మధ్యన ఉన్నారు) ఆయనను పుష్పమాలాలంకృతుని కావించారు. చిత్రంలో శ్రీ డి. సంజీవయ్య, శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, శ్రీ రాజారాం (ఎం.ఎల్.ఏ) కూడా ఉన్నారు.

సంస్థలో వర్గ విభేదాల నిర్మూలనే నా ముఖ్యధ్యేయం

విలేఖరుల సమావేశములో

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య వెల్లడి

హైదరాబాద్, జూన్ 18

కాంగ్రెసు సంస్థలో వర్గ విభేదాలు ఎచ్చట యున్నా నిర్మూలించుటే తన ధ్యేయమని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య నేడిచట అన్నారు.

కాంగ్రెసు అధ్యక్ష పదవిని స్వీకరించిన పిదప ఇచట మొట్ట మొదటి సర్వాయముగా విలేఖరుల సమావేశములో మాట్లాడుచు కాంగ్రెసు వాదుల మధ్య అభిప్రాయ భేదాలెన్నియున్నా శాంతియుతముగా పరిష్కారము కావాలని, సంస్థలో వర్గతత్వం నశించాలని అభిప్రాయ భేదాలు కలుగవచ్చునని అట్టి అభిప్రాయ భేదాలు ముఠాల నిర్మాణానికి దారితీయరాదని అన్నారు.

ప్రస్తుతము సంస్థాగత యెన్నికలు కాంగ్రెసు సభ్యత్వ ఉద్యమము ముఖ్య కర్తవ్యములని శ్రీ సంజీవయ్య చెప్పారు కాంగ్రెసులో యువకులను, డాక్టర్లు న్యాయవాదులు మొదలైన విద్యావంతులను చేర్చుటకు నందుకు ప్రయత్నించాలని కాంగ్రెసు వాదులను అయన కోరారు.

కాంగ్రెసు సంస్థ సోషలిస్టు కార్యక్రమాన్ని కాంగ్రెస్ సభ్యులను బోధించేందుకు అవిరామ కృషి జరుగాలని సోషలిస్టు కార్యక్రమ చర్యాసమితి కాంగ్రెసు సంస్థలో ఒక వర్గముగా రూపొందకుండా యుంటే అట్టి సమితిని యేర్పాటు చేయవచ్చని, వచ్చే యెన్నికలకు బాలా ముందుగా ప్రచారోద్యమ మారంభం కావాలని శ్రీ నెహ్రూ చేసిన సూచనను అమలు పరచుటకు కృషిచేస్తానని శ్రీ సంజీవయ్య చెప్పారు.

రాష్ట్ర రాజకీయాలలో ప్రవేశించరట

రాష్ట్ర రాజకీయాలలో ప్రవేశించు తలంపులేదని శ్రీ సంజీవయ్య స్పష్టపరిచారు. రాష్ట్ర శాసనసభ్య సభ్యత్వానికి రాజీనామా ఇవ్వాలో లేదో ఇంకా నిర్ణయించుకోలేదట. గత ఎన్నికలలో శ్రీ సంజీవయ్య కోడుమూరు నియోజకవర్గమునుండి శాసనసభకు ఎన్నుకోబడుట పాఠకులకు విదితమే.

కాంగ్రెసుపార్టీ నిర్వాహక, సంస్థాగత విభాగాలు సమన్వయముతో పని చేయాలని అప్పుడే వివిధ విభాగాలు కార్యక్రమాలు బాగా అమలు జరుపుటకు వీలుంటుందని కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ మరియు సంస్థ కార్యనిర్వాహక వర్గాలు అపుడపుడు సంయుక్త సమావేశాలు జరిపిన రాష్ట్రాలలో పార్టీబలపడుటకు యెంతో సహాయపడగలదని, కొన్నిరాష్ట్రాలలో అట్టి సమావేశాలు యేర్పాటు చేయబడుచున్నవని, యీ విధానాన్ని ఇతర రాష్ట్రాలు గూడ అవలంబించాలని శ్రీ సంజీవయ్య సూచించారు. అధికారములో నుండేవి ఇతర పార్టీయైన గూడ యీ విధానము అవలంబించాలాయని ప్రశ్నించగా అలాగైతేనే మంచిదని అయన అన్నారు.

కాంగ్రెసుపార్టీ పార్లమెంటరీ సంస్థాగత విభాగాల సంయుక్త సమావేశాలు పార్టీవిధానాలను, కార్యక్రమాలను రూపొందించుటకు మిక్కిలి సహాయపడును. సంయుక్త సమావేశములో ప్రజాభిప్రాయాలను, ఇతర రాజకీయ పార్టీల అభిప్రాయాలను పరిశీలించి తమ విధానాలను రూపొందించవచ్చు.

పార్టీ కార్యక్రమాలను వ్యతిరేకించు వారిపై క్రమశిక్షణ చర్య

ఒక విలేఖరి ప్రశ్నకు సమాధానమిస్తూ కాంగ్రెసు పార్టీ కార్యక్రమాలను, విధానాలను బహిరంగముగా వ్యతిరేకించు కాంగ్రెసు వాదులపై క్రమశిక్షణ చర్య తీసుకోబడునని శ్రీ సంజీవయ్య తెలిపారు. క్రమశిక్షణ చర్య అంటే పార్టీనుండి వెలివేయుటే నని అయన అన్నారు.

ఎ. ఐ. సి. సి. మూడవ కార్యదర్శి

ఎ ఐ సి సి కి మూడవ పరిధాన కార్యదర్శిని నియమించాలను తలంపు ప్రస్తుతానికి లేదని శ్రీ సంజీవయ్య తెలిపారు. ప్రస్తుతం యిద్దరు కార్యదర్శులేనియమింప బడ్డారు.

రాష్ట్రస్థాయిలో జాతీయ సమైక్యతా సంఘాలు

రాష్ట్ర స్థాయిలో జాతీయ సమైక్యతాసంఘాల నేర్పాటు చేయాలని కాంగ్రెస్ అధ్యక్షుడు సూచించారు. జాతీయసమైక్యత ఉద్యమానికి అన్ని రాజకీయ పార్టీల సహకారమవసరం. అప్పుడే ఉద్యమం సఫలమౌతుంది జాతీయసమైక్యత దేశంలోని ప్రతి యొక్కరికి సంబంధించినది. ఉదా మాన్ని సహృదయంతో, ఉత్సాహంతో సాగించాలి అన్నారు శ్రీ సంజీవయ్య.

గత జనరల్ యెన్నికలలో అధికార కాంగ్రెస్ అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేసిన కాంగ్రెస్ వాదులపైవచ్చిన ఫిర్యాదులపై విచారణ జరపుటకు యేర్పాటు చేయబడిన ప్రత్యేక కమిటీలు ఉత్తర బొంబాయి పార్లమెంటరీ నియోజకవర్గం విషయంలో గూడ విచారణ జరుపునని, వ్యతిరేకించిన వారిపై చర్యతీసుకోబడునని శ్రీ సంజీవయ్య తెలిపారు.

కాంగ్రెస్ యెన్నికల సందర్భంగా యిచ్చిన హామీలను యెలా తప్పక పూర్తి చేసింది సమీక్షించుటకు ఒక యివాల్యుయేషన్ కమిటీ నేర్పాటు చేయాలన్న సూచనను శ్రీ సంజీవయ్య ఆహ్వానిస్తూ సూచనను పరిశీలించాలని అన్నారు.

జిల్లా, బ్లాకు, గ్రామస్థాయిలో కాంగ్రెస్ కమిటీల యేర్పాటు ప్రతిపాదనను శ్రీ సంజీవయ్య యింకా పరిశీలించలేదట. గ్రామ స్థాయిలో కాంగ్రెస్ సంస్థ విభాగాల నేర్పాటు చేయాలని ఏ.ఐ.సి.సి. తలపెట్టిన ప్రతిపాదన మంచిదేనని, యీ విషయం కాంగ్రెస్ నిబంధనావళి సవరణ సమయమని తానను కొంటున్నట్లు కాంగ్రెస్ ప్రజలందరితో సంబంధం కలిగియుండాలని పార్టీపదవుల్లో నున్న కాంగ్రెస్ వారు మంత్రులుగా యుండగూడదని శ్రీ సంజీవయ్య అన్నారు.

తనను అధ్యక్షపదవికి యెన్నుకున్నందున పత్రికలు మిక్కిలి యువకుడు అధ్యక్షుడుకు యెన్నుకోబడినారని ప్రచారం చేయుటలో అసత్యమేమీ లేదని శ్రీ సంజీవయ్య అన్నారు.

పార్టీపదవిని వార్తాపత్రికను కడుపాలని శ్రీ సంజీవరెడ్డి అధ్యక్షులుగా నున్నప్పుడు తలపెట్టిన ప్రతిపాదన యేమైందని ఒక విలేఖరి అడుగగా ఆ విషయాలన్నీ యింకా పరిశీలించలేదన్నారు. జూన్ 24న ఢిల్లీ తిరిగి వెళ్ళిన పిదప అట్టి విషయాలను గూర్చి పరిశీలించుటకు సమయముంటుందని అయన చెప్పారు.

కొంతకాలంపాటు ఢిల్లీలో గడిపి అటుపై రాష్ట్రాలపర్యటనకు పూనుకుంటానని కూడ అయన చెప్పారు.

మాంట్రియల్‌లో ఖైదీల తిరుగుబాటు

జైలుభవనాలకు నిప్పంటించి ధ్వంసపరచిన వైనం

మాంట్రియల్, జూన్ 18

తిరుగుబాటు జరిపిన 1500 మంది ఖైదీలు సెయింట్ విన్‌సెంట్ డి పాల్ పెనిటెన్షియరీని నిన్న యిచట తగులబెట్టారు.

ఈ సందర్భంగా 6 గురు మరణించారని, 23 మంది కాపలాదారులు, 30 మంది ఖైదీలు గాయపడ్డారని అనధికారవార్తలవల్ల తెలిసింది

భవనంలోని పరిపాలనాశాఖ విభాగం సెంట్రలు టెలిఫోన్ బ్లాకు యింకా వినియోగించుచున్న తగిలిన స్థితిలో యుంటట. సైనికులు రైఫిళ్ళను ధరించి యుద్ధసన్నద్ధులై రక్షణను చేపట్టారు. ఖైదులాశాలు తగులబడినచోట్ల నుండి ఖైదీలను కొందరిని యితరచోటికి తరలించారు. మషీన్ షాప్‌లో ఖైదీలు కాపలాకు దిగగానే పోలీసు ఆ ప్రాంతాన్ని మూసివేసింది మాటలవార్పుటకు ఫైర్ మెన్‌లు పంపబడ్డారు. 100 పర్యాయాలు పోలీసు కాల్పులు జరిగింది ఖైదీలు జైలులో తిరుగబడినారని కళ్ళారా చూచినవారొందరు తెలిపారు కొందరు ఖైదీలు రక్షకభటులనుండి తుపాకులను లాగుకొని యెదురుకాల్పులు జరిపారట- ఖైదీలు మొదట పార్శ్వాన, గ్రంథాలయ భవనాలకు నిప్పంటించి తర్వాత యితర భవనాలకు నష్టంకలిగించారు కొందరు ఖైదీలు 40 అడుగుల గోడను దూకి పారిపోవు యత్నం కూడ చేశారు- ఖైదీల నణచుటకు స్థానిక సైనిక సహాయం కోరబడింది-

దేశైక్యతా సాధన ప్రథమ బాధ్యత

నెహ్రూ తర్వాత ఎవరనే ప్రశ్నతో కాలయాపన చేయవద్దని కాంగ్రెస్ అధ్యక్షుని హెచ్చరిక

హైదరాబాద్, జూన్ 18

"నెహ్రూ తర్వాత ఎవరు" అని చర్చించుకుంటూ వృథా కాలయాపన చెయ్యడంకన్న నెహ్రూ మార్గదర్శకత్వాన జాతీయ సమైక్యతను సాధించడానికి పూనుకోవలసిన గురుతర బాధ్యత ప్రజలపై ఉన్నదని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య ఈ సాయంత్రం గాంధీభవన్‌లో కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ హెచ్చరించారు.

వి. సి. సి అధ్యక్షుడు శ్రీ జి. బ్రహ్మయ్య సమావేశానికి అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిస్వాగతంపలికారు. దేశైక్యతకు ఎటస్థితకు గొడ్డలిపెట్టుగాఉన్న భాషా కులమతతత్వాలను ఎదుర్కొడానికి ప్రజల్ని సడపవలసిఉన్న కాంగ్రెసు వారి బాధ్యత మిక్కటమైనదని శ్రీ సంజీవయ్య అన్నారు. గతంలో ఎన్నోసార్లు విజయాల్ని సాధించిన కాంగ్రెసు యీ బాధ్యతను కూడా నిర్వహించగలదనే విశ్వాసం ఉందన్నారు. శాసనసభ్యులుగానీ, కార్యకర్తలు గానీ, మంత్రులు గానీ కాంగ్రెసు ఆదర్శాల్ని ప్రజలకు నచ్చజెప్పి కాంగ్రెసులోకి యువకుల్ని మేధావుల్ని తీసుకురావాలని శ్రీ సంజీవయ్య కోరారు. గ్రామాల్లో ప్రజాభ్యుదయానికి ఉద్దేశించే నిర్మాణ కార్యక్రమాన్ని కాంగ్రెసువారు చేపట్టాలన్నారు. సేవాదళంలో క్రమశిక్షణ సేవాదీక్ష అనుకొనితెచ్చేందుకు పెద్దలైనవారు ఆలోచించి ఒక కార్యక్రమాన్ని రూపొందించాల్సిందిగా శ్రీ సంజీవయ్య కోరారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రసంగిస్తూ కులమత భాషాతత్వాలు ప్రతిరాష్ట్రంలో పేలేగి దేశసమైక్యతకు భగ్నపరికేవిగా తయారవుతున్నాయనీ ప్రజల్లో ఇవి పాదుకోకముందే కాంగ్రెసు అధ్యక్షుడు శ్రద్ధవహించి వాటినిర్మూలనకు పూనుకుంటారని ఆశిస్తున్నానని అన్నారు. ఈ కృషిలో ప్రదేశ్ కాంగ్రెసు పూర్తి సహాయం ఉండగలదని శ్రీ సంజీవరెడ్డి హామీ ఇచ్చారు.

వి. సి. సి. అధ్యక్షుడు శ్రీ బ్రహ్మయ్య కూడా ప్రసంగిస్తూ యువకుడైన శ్రీ సంజీవయ్య తన వాయాంలో ప్రజలపై కాంగ్రెసు ప్రచారాన్ని గురుతరం చేయగలరని ఆశిస్తున్నానన్నారు.

అల్జీరియా రహస్య సైనిక సంస్థ

అల్జీర్స్, జూన్ 18

అల్జీరియా రహస్య సైనిక సంస్థ తన భూదగ్ధ విధానాన్ని విరమించింది. అల్జీరియా నుండి యూరోపియన్‌ల వెళ్ళిపోవాలన్న ఆదేశాన్ని గూడా ఈ సంస్థ ఉపసంహరించుకున్నది.

భూమి తనఖా బ్యాంకుకు ప్రభుత్వ గ్యారంటీ

15 కోట్లకు పెంచాలని సిఫారసుచేస్తూ రాష్ట్ర శాసనసభలో తీర్మానమోదం

హైదరాబాద్, జూన్ 18

ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్రభూమి తనఖా బ్యాంకు జారీ చేసే డిబెంచర్లకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే గ్యారంటీ మొత్తాన్ని 1500 లక్షలకు పెంచడానికి ప్రభుత్వానికి సిఫారసు చేస్తూ రాష్ట్ర శాసనసభ నేడు అధికార తీర్మాన మొకటి ఏకగ్రీవంగా ఆమోదించింది.

రాష్ట్ర శాసనసభ బడ్జెటు సమావేశం నేటి సాయంత్రం ప్రారంభమైంది.

రాష్ట్ర సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకు జారీచేసే డిబెంచర్లు జారీఅయిన నేదీనుండి 25 సంవత్సరాల వ్యవధికి మించరాదనీ, వడ్డీరేటు నూటికి 6 వంతులకన్న ఎక్కువ ఉండరాదనీ, బ్యాంకు సినికింగ్ ఫండు లెక్కల్ని అకౌంటెంట్ జనరల్ ఆడిట్ చేయాలనీ గల షరతులకు లోబడి గ్యారంటీ ఉండాలని కూడా తీర్మానంలో ఉంది.

ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ బ్యాంకుకు ఇవ్వబడిన ప్రభుత్వ గ్యారంటీ మొత్తం 450 లక్షలనుండి క్రమక్రమంగా గత ఏడాదిపదిలోట్లకు పెంచబడిందన్నారు గత మార్చిలో ఆంధ్రభూమి తనఖా బ్యాంకు హైద్రాబాద్ భూమి తనఖా బ్యాంకులు లీనీకరింప బడ్డాయి. హైద్రాబాదు బ్యాంకు డిబెంచర్లు ఏమీ జారీచేయలేదు కాబట్టి ప్రభుత్వ గ్యారంటీ ఏమీలేదు. ఆంధ్ర బ్యాంకు గ్యారంటీ 10 కోట్లు ఆంధ్ర ప్రదేశ్ బ్యాంకుకు లభించింది 1962-63 లో భారీ ఋణదాన కార్యక్రమం ఉన్నందున గ్యారంటీ మొత్తం పెంచాలని బ్యాంకు కోరింది.

తీర్మానంమీద జరిగిన చర్చ సందర్భంగా ప్రాథమిక భూమి తనఖా బ్యాంకుల్ని కాలూకాకొకటిగాగాని బ్లాకు కొంటిగాగాని ఏర్పాటు చేయాలనీ వడ్డీరేటు తగ్గించాలనీ కొన్ని సవరణలకు లోబడి ప్రతి ఋణదరఖాస్తు మంజూరు కావాలనీ సభ్యులు సూచించారు.

ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చర్చకు జవాబిస్తూ ఆంధ్రలో 78 తెలంగాణలో 37 భూమి తనఖా బ్యాంకులున్నాయనీ రెండు ప్రాంతాల్లోను మరో 80 బ్యాంకులు ఏర్పాటు చేసే ఆలోచన ఉందనీ చెప్పారు.

శాసనసభ రేపు ఉదయం 8-30లకు తిరిగి సమావేశమౌతుంది.

45 కోట్ల అదనపు పన్నులు

మూడో ప్రణాళికలో అదనపు పన్నులద్వారా 45కోట్లు సాధించబడుతుందని శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు. మూడో ప్రణాళికతయారులో ఉండగా అవసరానికి ఊహించని కొన్ని అదనపు ఖర్చులకై మూడో ఫైనాన్స్ కమీషన్ సిఫార్సులమేరకు రాష్ట్రానికి లభించే అదనపు మొత్తం సరిపోతుందన్నారు. ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ నాగిరెడ్డి అనుబంధ ప్రశ్నకు జవాబిస్తూ ఆర్థికమంత్రి అదనపు ఖర్చులు 84.84 కోట్ల మేరకు ఉన్నాయన్నారు గ్రామాధికారులకు వేతనాల హెచ్చింపువల్ల 8 8 కోట్లు ప్రభుత్వ నిర్బంధి వేతనాల్లో కరువు భృతి లీనీకరణవల్ల 18 93 కోట్లు, విద్యకై 10కోట్లు. రహదారుల నిర్వహణకై 5.69 కోట్లు అదనపు ఖర్చు తేల్చడినట్లాయన వివరించారు

ఎస్. ఎస్. ఎల్. సి. వరకు ఉచిత విద్య

ఎస్ ఎస్.ఎల్.సి. వరకూ విద్యను ఉచితంగా బోధించే విషయం రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నదని రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి.వి.జి. రాజు ఒక ప్రశ్నకు జవాబుగా అన్నారు. ఇందుకయ్యే ఖర్చును గూర్చి అంచనాలు తయారు చేయాల్సిందిగా విద్యాశాఖ డైరెక్టరును కోరినట్లు శ్రీ డి నాయుడు (స్వతంత్ర) ప్రశ్నకాయన తెలిపారు బహుశా 12 నుండి 16 కోట్లవరకూ ఉండవచ్చునని అనుబంధ ప్రశ్నకు శ్రీ పి.వి.జి జవాబిచ్చారు.

నదీ జలాల వ్యవహారం

అంతర్ రాష్ట్ర నదీనీరవివాదాల చట్టం క్రింద కృష్ణా-గోదావరి నదీ జలాల సమన్వయ ట్రిబ్యునల్‌కు నివేదించాలని కేంద్రాన్ని మైసూరు ప్రభుత్వం కోరినట్లు అధికారిక సమాచారమేమీ ప్రభుత్వానికి అందలేదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఒక ప్రశ్నకు జవాబిచ్చారు. ఈ కోర్కెను కేంద్రం నిరాకరించినట్లు కూడా తెలియదని అయన శ్రీ తెన్నేటి విశ్వనాథానికి (ప్రజాపార్టీ) జవాబిచ్చారు.

కర్నూలు, కడప, అనంతపూర్, తుంగభద్ర శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు. మూడో ప్రణాళికతయారులో ఉండగా అవసరానికి ఊహించని కొన్ని అదనపు ఖర్చులకై మూడో ఫైనాన్స్ కమీషన్ సిఫార్సులమేరకు రాష్ట్రానికి లభించే అదనపు మొత్తం సరిపోతుందన్నారు. ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ నాగిరెడ్డి అనుబంధ ప్రశ్నకు జవాబిస్తూ ఆర్థికమంత్రి అదనపు ఖర్చులు 84.84 కోట్ల మేరకు ఉన్నాయన్నారు గ్రామాధికారులకు వేతనాల హెచ్చింపువల్ల 8 8 కోట్లు ప్రభుత్వ నిర్బంధి వేతనాల్లో కరువు భృతి లీనీకరణవల్ల 18 93 కోట్లు, విద్యకై 10కోట్లు. రహదారుల నిర్వహణకై 5.69 కోట్లు అదనపు ఖర్చు తేల్చడినట్లాయన వివరించారు

విద్యుచ్ఛక్తి రేట్లకు నిరసనగా బ్లాకౌట్ ఉద్యమం

కాలోపాల్, జూన్ 18

ఇర్కుకి 22 మైళ్ల దూరాన ఉన్న సెలూల్ నగరంలో నివసిస్తున్న 85 వేలమంది ప్రజలు స్వయంగా తమ తమ కాలనీలో విద్యుద్దీపాలు ఆర్పివేసుకొని బ్లాకౌట్ నుగతశ నివారంమండి అమలు జరుపుతున్నారు. చంబల్ ప్రాజెక్టునుండి నగరానికి విద్యుత్తును సప్లయిచేసే ఒక ప్రయివేటు కంపెనీ అత్యధికమైన రేట్లు వసూలుచేస్తున్నందుకు నిరసనగా యీ బ్లాకౌట్ ఉద్యమం నిర్వహించబడుతున్నది.

పార్లమెంటు వద్ద జనసంఘ ప్రదర్శనలు

చైనా, పాకిస్థాన్ల పట్ల భారతవిధాన నిరసన

న్యూఢిల్లీ, జూన్ 18

పార్లమెంటు భవనం కైటనేతు వెయ్యివందికి పైగా జనసంఘ వాలంటీర్లు ప్రభుత్వం చైనా పాకిస్థాన్లపట్ల చూపుతున్న విధానాన్ని నిరసిస్తూ ప్రదర్శనలుచేశారు. జాతీయాభిప్రాయానికి యీవిధానాలకూ సంబంధంలేకుండా ఉందని విన్నారు. చైనాతో దౌత్యసంబంధాలు త్రెంచుకోవాలనీ చైనావంచకుల నిర్వీర్యమై దనీలాంగ్లూ లధక్‌లను విముక్తపరచాలనీ నినాదాలిస్తూ వారు ఊరేగింపు జరిపారు కూడా.

బ్రహ్మపుత్రనదలు

పదివేల మందికి నిర్వాశ్రయత

తేజ్‌పూర్, జూన్ 18

తేజ్‌పూర్ సబ్‌డివిజన్‌లోనిపూనా సింగ్రి, బార్పేలా ప్రాంతాలందు బ్రహ్మపుత్రానది వరదలవల్ల 10 వేల మందికి నిర్వాశ్రయత సంభవించినట్లు జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ శ్రీకాంత్ శర్మ ప్రకటించారు అయన వరదప్రాంతాల్లో పర్యటించివచ్చారు.

వరిపంట, పశువులు నాశనమయ్యాయట. సహాయకార్యక్రమాలు సాగుతున్నాయి.

చిత్తూరు జిల్లాల్లోని తీరప్రాంతాల్లో టి-వి-ఎం, ఇకెఫ్‌ల సహాయంతో పాలపాడి సరఫరాకు ప్రభుత్వం తలపోస్తున్నదని ఒకప్రశ్నకు వైద్య మంత్రి శ్రీ ప్రసాద్ తెలిపారు

నేడు శాసనసభ ప్రారంభంలో లోధన్ ఉపఎన్నికలో విజయంపొందిన శ్రీ కె-వి-రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు.

ఫైన్, సూపర్ ఫైన్ మరమగ్గాలు

ఎక్సైజుపన్ను హెచ్చింపుపట్ల అసంతృప్తి ప్రకటన

న్యూఢిల్లీ జూన్ 18

కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయిని భారత పత్తి మరమగ్గాల ఫ్యాక్టరీల సంఘ ప్రతినిధివర్గం నిన్న ఉదయము కలసి ఫైన్ సూపర్ ఫైన్ మరమగ్గాలపై అదనముగా ఎక్సైజు పన్నును విధించినందుకు తమ అసంతృప్తిని తెలిపింది.

ఈ ప్రతినిధివర్గము అంతర్జాతీయ వాణిజ్య మంత్రి మామాభాయి పాటేల్, కేంద్ర పరిశ్రమల మంత్రి నిజాలింగప్ప, కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి గూడా కలసి ఈనెల 7వ తారీఖున జరిగిన సమావేశములో ఫైన్ సూపర్ ఫైన్ మరమగ్గాలపై ప్రతిపాదించబడిన అదనపు ఎక్సైజుపన్నుపై తమ అభిప్రాయాలను నివేదించింది.

ఈ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్ సహాయ్ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పై రెండు రకాల మరమగ్గాలపై అదనముగా పన్ను వేయడము సమంజసంగా లేదు 240 వరకు మరమగ్గాలుగల ఫ్యాక్టరీలపై 12శాతము పన్ను పెరుగగలదని 24 వరకు మరమగ్గాలుగల ఫ్యాక్టరీలపై 107 శాతము పన్ను పెరగగలదని వివరించారు

తూర్పు పాకిస్తాన్‌లోని రాజకీయఖైదీలు

వెంటనేవిడుదల చేయాలన్న వాయిదా తీర్మానం అమోదం

ఢాక్కా, జూన్ 18

తూర్పుపాకిస్తాన్ లోగల రాజకీయ నిర్బంధితుల విడుదల ఈనెలకే విడుదల చేయబడిన వారినుండి తీసుకున్న బాండ్ల గడువును చర్చించడానికి ప్రతిపాదింపబడిన వాయిదా తీర్మానము తూర్పు పాకిస్తాన్ శాసనసభలో గత రాత్రి ఏకగ్రీవముగా ఆమోదింపబడింది.

ఈ తీర్మానాన్ని ప్రతిపాదించిన మహ్మద్ నూరుల్ హుదా విచారణ లేకుండా రాజకీయ ఖైదీలు జైలులో ఉంచడాన్ని విమర్శిస్తూ ప్రభుత్వము వెంటనే వీరిని విడుదల చేయాలని కోరారు విడుదల చేయబడిన రాజకీయ ఖైదీలు బలవంతమువల్ల బాండు పూచీ ఇచ్చారు కావున వాటిని రద్దు చేయాలని కూడా ఈతను కోరాడు.

ఈ ప్రతిపాదనపై చర్చకు సమాధానమిస్తూ ఆర్థికమంత్రి ఫణీభూషణ్ మజుందార్ రాజకీయ ఖైదీలు శేషులు పరిశీలనకై హైకోర్టు న్యాయమూర్తి ఆధ్యక్షతన కార్యదర్శి రాష్ట్ర ప్రభుత్వపు మరో ఉన్నతోద్యోగితో ఒక కమిటీ వేయబడుతుందని అందుకై ఇప్పుడు అమలులో గల శాసనము సవరించబడగలదని తెలిపారు.

మిగ్ జెట్ ఫైటర్ల కొనుగోలు వ్యవహారం

ప్రధాని నెహ్రూతో తిరిగి డంకన్ శాండీస్ చర్చలు

న్యూఢిల్లీ జూన్ 18

బ్రిటన్ రక్షణశాఖ కార్యదర్శి డంకన్ శాండీస్ నిన్న భారత ప్రధాని శ్రీ నెహ్రూతో కలిసి గంటసేపు చర్చించాడు.

నిరాయుధీకరణ, లావోస్ ఐరోపా ఉమ్మడి మార్కెట్ సమస్యలతో పాటు రష్యానుండి మిగ్ విమానాల కొనుగోలు వ్యవహారము కూడా తిరిగి చర్చింపబడినట్లు భావించబడుతున్నది.

మిగ్ జెట్ ఫైటర్ల కొనుగోలు విషయంలో యీ చర్చలు కాక రాయబార స్థాయిలోను యితర మార్గాలలోను ఇండియా-బ్రిటన్ ప్రభుత్వాల మధ్య చర్చలు కొనసాగగలవని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది బ్రిటన్ ఏదయినా ప్రత్యామ్నాయ ప్రతిపాదన చేసినదీ లేనిదీ వీరు చెప్పలేదు కాని ఇదివరలో అవ్రో విమానాలు, రోల్స్‌రాయిస్ ఏరో ఇంజన్లనిర్మాణములో ఇండియాకు బ్రిటన్ తన సహకారాన్ని అందజేసి ఉన్న అంశాన్ని వీరు ప్రస్తావించారు.

సిలోన్‌లోని భారతీయుల సమస్య

సెప్టెంబరులో ప్రధాని నెహ్రూతో చర్చలకు అవకాశం

కొలంబో, జూన్ 18

భారత ప్రధాని నెహ్రూ సిలోన్‌కు వచ్చే సెప్టెంబరులో వస్తారని అధికారికముగా తెలుస్తున్నది వీరు సిలోన్ ప్రభుత్వ ఆహ్వానమై ఆసియా ఆయుర్వేద పరిశోధక కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేయుటకు జులైలో తొలుత రావలసి ఉండిరి.

సెప్టెంబరు ఆఖరు వారములో సిలోన్ మాజీ ప్రధాని శ్రీమతి భండారు నాయకే మూడవ వర్ధంతి జరుగగలదు.

భారత ప్రధాని ఇక్కడికి వచ్చినప్పుడు ఇక్కడగల కొంతమంది శాంతి యుల రాజకీయ ప్రతిపత్తిపై సంప్రదింపుల సిలోన్ ప్రభుత్వము జరుపుతుంది.

[illegible] సం. జ్యేష్ఠ [illegible] పాడ్యమి ఉ 6-21 వరకు తె 4.48వరకు రా 1 వ ఉ 11.4 మొ: 12.37 వరకు (శాలివాహన శకము: 29-8 1884) 19-6 1962 మంగళవారము

"విను మహింస విప్రి జనులకు నెల్ల భంగులను వలయుం బ్రజలవలనం గరుణ గలిగి వారిం గీడు గదురక యుండంగ గావు ప్రతిక హింసకత్వ మనఘ".

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

19 జూన్ 1962

మంగళ వారము

అణు ఆయుధాల నిలుపుదల

క్రొత్త ఢిల్లీలో అణు ఆయుధాల ప్రయోగాల నిలుపుదల ఆవశ్యకతను ఉద్ఘాటించుట కొరకు యేర్పాటు

చేసిన సమావేశము వివరాలు ప్రతికలలో ప్రకటితమైనవి. మానవ జాతికి ఈ అణుఆయుధాల ప్రయోగాల పరీక్షల ఫలితముగా కలుగగల ఘోరవిపత్తును గూర్చి యీ సమావేశములో ప్రసంగించిన వారందరు హెచ్చరించినారు. దేశీయ, విదేశీయ ప్రముఖులు యీ సమావేశములో పాల్గొనినారు. బర్ట్రాండ్ రస్సెల్ వంటి విజ్ఞానులు, మేధావులు ఈసమావేశము విజయవంతము కావాలనని కోరుచు సందేశములను పంపియున్నారు. గడచిన కొన్ని సంవత్సరాలలో అణు ఆయుధాల ప్రమాదమును గూర్చి పిని నిలుపుదల ఆవశ్యకతను గూర్చి ప్రచారము జరుగుచున్నది. ఈ ప్రచారము దినదినము అభివృద్ధి గూడ పొందుచున్నది. ఇందులకు ప్రపంచములోని అత్యధిక సంఖ్యాకులు విశ్వశాంతి నఖిలపించి అణు ఆయుధాల నిషేధము ప్రవేశపెట్టాలెనని కోరుచున్నారని వెల్లడియగుచున్నది.

ఈ వారము క్రొత్త ఢిల్లీలో జరిగిన సమావేశమును గాంధీ శాంతి సంఘము యేర్పాటు చేసినది. ఈ సమావేశమునకు ఇంతకన్న మంచి సమయము ఉండజాలదు. ఎందుకనగా కొంతకాలము క్రింద జెనీవా నగరములో నిరాయుధీకరణను గూర్చి అణ్వస్త్ర ప్రయోగాల, పరీక్షల నిలుపుదలనుగూర్చి అగ్రరాజ్యాల మధ్య సంప్రదింపులు జరిగినవి. కాని ఈ సంప్రదింపులు విజయవంతము కాలేదు. ఈ సంప్రదింపులలో యేర్పడి ప్రతిష్టంభన నిజముగా అత్యంత దురదృష్టకరమైన సంఘటన. ఈ సంఘటన ప్రపంచములోని శాంతి ప్రియులందరికిని మిక్కిలి విచారముకలిగించినది. ఇటువంటి పరిస్థితిలో గాంధీ శాంతిసంఘము యీ సమావేశము నేర్పాటు గావించుటయు, ఇందుకు ప్రపంచములోని శాంతి ప్రియులందరు ఆమోదము లభించుటయు గమనించదగిన విశేషము. ఇటువంటి సమావేశాలవలన అగ్రరాజ్యాలకు కొంత హృదయ పరివర్తనము, జ్ఞానోదయము కలుగుటకవకాశము యేర్పడుచున్నది.

ఈనాడు అణు ఆయుధరంగములో అగ్రగణ్యముగా నిలచియున్న రెండు రాజ్యాలు అమెరికా, రష్యాలు— ఈ ఉభయుల మధ్య ఏకాభిప్రాయము కలుగకపోవుటవలననే జెనీవా చర్చలు విఫలమైనవి. అణుశక్తియుధాలవలన ప్రపంచానికికలుగగల ఘోర విపత్తును నివారించుటకు అగ్రరాజ్యాల మధ్య, విశేషించి రష్యా, అమెరికాల మధ్య యేకాభిప్రాయము కలుగవలసిన అవసరమెంతయో కలదు. ఇందుకు బదులుగా ఈ ఉభయ రాజ్యాలు ఘోర మారణ ప్రభావము కలిగిన క్రొత్త క్రొత్త అణు ఆయుధాలను నిర్మించుటలో పోటీపడుచున్నవి. మానవ సంహారమును గావించుటలో యీ అణు ఆయుధాలకు గల శక్తినిగూర్చిన వివరాలను తెలిసికొన్నప్పుడు ఒడలు జలదరించుచున్నది. రష్యా, అమెరికాల మధ్య ఈఆయుధాలఉత్పత్తిలో జరుగుచున్న పోటీ ఎన్నడో ఒకనాడు ఆ రెండు రాజ్యాలనే గాక సమస్త ప్రపంచమును గూడ భస్మీపటలము గావించగల తీవ్రప్రమాదము గోచరించుచున్నది. ఈ అణ్వాయుధాలతో పాటు అంతరిక్షములో ప్రవేశించి భూమికి వెలుపల గూడ తమకు గల సంహారక శక్తిని ప్రదర్శించుటకు రష్యా, అమెరికాలు ప్రయత్నించుచున్నవి. ఈప్రయత్నాలను గూర్చి దినమొక క్రొత్త వార్త పత్రికలలో ప్రకటితమగుచున్నది. ఈ రెండు రాజ్యాలమధ్య జరుగుచున్న ఈ పోటీలు సకాలములో నివారించక పోయినచో మానవజాతి అస్తిత్వమునకే ముప్పు వాటిల్లగలదని భావించి శాంతిప్రియులు ఈ ఆయుధాల ప్రయోగ పరీక్షలను నిలుపుదలను కోరుచున్నారు. ఢిల్లీలో జరిగిన సమావేశము యిందు కొక మంచి ఉదాహరణము.

ఈమధ్య కొంతకాలము క్రిందస్వయముగా ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి తాను గావించిన ఒక ప్రసంగములో యీ అణు ఆయుధ ప్రయోగ పరీక్షలు అతిఘోరమైన సంహార మనస్తత్వమును వెల్లడించుచున్నవని చెప్పియున్నారు. కాని యెవరు యేమిచెప్పినను రష్యా, అమెరికాలు పెడచెవిని బెట్టుట మిక్కిలి సంతాపకరమైన విషయము. తమ జాతి భద్రత కొరకు, తమ దేశ శ్రేయస్సు కొరకు అణ్వాయుధాల బలము తమకవసరమని ఉభయులు వాదించుచున్నారు. కాని అణు ఆయుధాలు ప్రత్యేక దేశాలకు మాత్రము పరిమితము కావని సమస్తసృష్టిని నిర్మూలించు ప్రమాదమును కలిగి యున్నవని వీరుగమనించి జగత్కల్యాణము కొరకు యీ ఆయుధాల ఉత్పత్తి, ప్రయోగ పరీక్షలను విరమించవలసి యుండును. ఢిల్లీ సమావేశములో యీ సత్యము స్పష్టీకరించబడినది. ఈ సమావేశములో ప్రసంగించిన రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్, ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూలతో పాటు సమస్త భారతదేశానికి పూజ్యులు, పెద్దలు నైన శ్రీ రాజేంద్రప్రసాద్, శ్రీ రాజగోపాలాచారిగార్లు అణు ఆయుధాల వలన ప్రపంచానికి కలుగగల ఉపద్రవములను వివరించియున్నారు. ప్రపంచములో అత్యధిక ప్రజాభిప్రాయము అణ్వాయుధాల ఉత్పత్తిని, ప్రయోగ పరీక్షలను నిలుపవలెనని కోరుచున్నది. ఈ కోరికను గుర్తించి రష్యా, అమెరికాలు త్వరలోనే యీ ఆయుధాల ఉత్పత్తి, ప్రయోగాల నిలుపుదలల విషయమై ఒప్పందానికి రావలసి యుండును. మానవజాతి క్షేమమునకు, ప్రపంచ శాంతికి యిది మిక్కిలి యవసరము. ఏ దేశములోనైనను, ఏ కాలములోనైనను విజ్ఞానము యొక్క పరమావధి విశ్వశ్రేయస్సుఅని గమనించవలసి యుండును.

చనిపోయిన మనిషికి ప్రాణదానం

కృత్రిమంగా ప్రాణం పోయడానికి విధానం రూపొందింపు

మ్యూనిచ్ జూన్ 18

మరణించిన మనిషి సజీవుడవడము అరుదు. ఐతే వర్షిమ జర్మనీలో కృత్రిమంగా ప్రాణము పోయడము సాధించారు రోగిశరీరములో బహుసూక్ష్మమైన బ్యాటరీ పెడతారు. ఇది ఐదేళ్ళు పనిచేస్తుంది శస్త్రచికిత్సచేసి మరల బ్యాటరీ పెట్టవచ్చు. మా వుని ఆయుష్షు పెంచే ఉపాయం కనిపెట్టిన పుణ్యము శాస్త్రిమజర్మనీకే దక్కింది

ఒకనొక శాస్త్రిమ జర్మనీ వైద్యబృందము ఇటీవల చాల వింతయైన శస్త్రచికిత్స నొకదానిని చేశారు ఈ సంగతి మూనిచ్ నుండి వెలువడే వైద్యపత్రిక రిత్యా ప్రకటితమైంది. మనిషి చనిపోయాడని ప్రకటించిన తరువాత ప్రాణము రావడము ఒక వర్షిమ జర్మనీలోనే కాదు, యావత్తు ప్రపంచములోనూ విద్యుత్కరమైన విషయము. రోగి శరీరములో "హార్టు పేసర్" అను విద్యుత్పరికరము ఒకటి ఉంచుతారు. అప్పుడు మరల నాడి కొట్టుకోవడము ప్రారంభిస్తుంది.

విజ్ఞానలోకములో పైవిషయము కల్పించినట్టుగా ఉంటుంది. రోడ్డు ప్రమాదములో ఒక యువకుడు స్పృహతప్పి పడిపోయాడు; కొద్దిగా గాయాలు కూడా తగిలాయి. ఒక వారములోజులకల్లా రోగి లోలుకొని అసువతిగిపిడిని ఇంటికి వెళ్లిపోయేడు- కాని రోడ్డుప్రమాదవల్ల గుండె నరాలని కట్టుబాటులో పెట్టే నాడులు దెబ్బతిన్నాయి ఈ సంగతి వైద్యులు కూడ గమనించలేదు. పదకొండవ రోజున మరల అసువతిగిలో జేరాడు- నిశిత వైద్య పరీక్షలు చేసి చివరకు గుండె దెబ్బతిన్నదని చెప్పారు- హృదయస్పందనము నిమిషానికి 8కి పడిపోయింది. చెడురక్తమువల్ల చర్మం నీలిరంగుగా మారిపోయింది రోగి అప్పుడప్పుడు స్పృహతప్పి పడిపోవడము, గిలగిలా కొట్టుకోవడము వంటి లక్షణాలను బట్టి వైద్యులు మరణమాసన్నమైనదని చెబుతూ ఉండేవారు.

అదే సమయములో డుస్సెల్ డార్ఫ్ వైద్య సంస్థలో పనిచేస్తున్న డాక్టరు గోసె-బ్రాన్ తన బృందము "గుండెలో ఉడ్డుకు పోవడము" విషయములో పరిశోధనలు చేసి ఉపాయాలు కనిపెట్టారు-పాదం నీ బెట్టే శస్త్రచికిత్స చేయడానికి సిద్ధమయ్యారు. విద్యుచ్ఛక్తిలో కలుపబడిన ఒక సూదిని ఛాతీలో దూర్చి హృత్కోశమును తాకుతూ ఉండేలా గుండెకు తగిలించి పొత్తికడుపులో బహుసూక్ష్మమైన మెర్క్యురీ బ్యాటరీని, ట్రాన్సిస్టరు పరికరాన్ని ఉంచారు- ఇది రోగి శరీరములోనే ఉంటుంది- అయితే బ్యాటరీ ఐదేళ్ళు మాత్రమే పనిచేస్తుంది మరల తేలికయిన శస్త్రచికిత్స చేసి మరొక బ్యాటరీని పెట్టొచ్చు- ఇప్పుడు స్పృహతప్పి మగతగా పడిఉన్న రోగి లేచి చిన్న పనులు చేసుకోవడము ఆశ్చర్యకరమైన విషయము.

4గురు వళ్ళు స్త్రీ గుండె కండరాలు వాచి బాధపడుతూ మరణశయ్యపై ఉన్నప్పుడు డుస్సెలు డార్ఫ్ వైద్యబృందము చికిత్సచేసి ప్రాణము నిలబెట్టారు.

రోడ్డు ప్రమాదంలో దుర్మరణం

హైదరాబాదు, జూన్ 18

హైదరాబాదు - మహబూబ్‌నగర్ రోడ్డు దావులోవున్న బహదూర్‌పురా వద్ద మొన్న తటస్థించిన రోడ్డు ప్రమాదంలో, సైకిలుపై వెళ్లుతున్న మహ్మద్ హుస్సేన్ అనే 80 యేడ్ల యువకుడు మృతిచెందాడు.

ఈయువకుడు దారివెంట సైకిలుపై వెళ్ళుచుండగా సరుకులోవున్న లారీ వచ్చి ఢీకొన్నదని దానివల్ల అతడు మృతిచెందాడని చెప్పబడుతున్నది ట్రాఫిక్ పోలీసు అధికారులు యీ సంఘటనను గురించి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలుస్తున్నది.

కేరళ మిళ్రిమ ప్రభుత్వం

కొనసాగాల్సిందేనని పి.సి.సి. కార్యవర్గం తీర్మానం

ఎర్నాకులం జూన్ 18

రాష్ట్రంలో కాంగ్రెస్-పి.ఎస్.పి. మిశ్రమ మంత్రివర్గం కొనసాగాల్సిందేనని, మిశ్రమమంత్రి వర్గాన్ని బలపరుస్తూ అన్ని విధాలైన మత వర్గయుత రాజకీయాలను వ్యతిరేకించాలని కేరళ పి.సి.సి మొన్న తీర్మానించింది

పి.సి.సి. రెండు గంటల పాటు నిన్న యిచట సమావేశమై పైమేరకు ఒక తీర్మానాన్ని చేసింది మే 29న కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ చేసిన తీర్మానాన్ని పి.సి.సి కార్యనిర్వాహకవర్గం ఆమోదించింది. క్రింది ప్రాథమిక తత్వాలను ప్రయివేటు రంగంలో స్థాపించుటకనుమతించాలని లెజిస్లేచర్ పార్టీ తీర్మానించి యుండెను.

పాఠశాలల సమస్య మంత్రివర్గ నిర్మితికి కారణం అగుగూడదని పి.సి.సి. తీర్మానంలో పేర్కొనైనది.

కృత్రిమ వాతావరణం

సూస్కో, జూన్ 18

సోవియట్ దేశంలో నిర్మింపబడిన యు. బి. కె 8 అనే కృత్రిమ వాతావరణపు యంత్రంద్వారా ప్రపంచములోని వివిధ ప్రాంతాల వాతావరణ పరిస్థితులు కృత్రిమంగా సృష్టింపబడుతున్నాయి. వివిధ దేశాలకు చెందిన మొక్కలను పెంచటానికి ఈ యంత్రం తయారుచేయబడింది. సోవియట్ దేశ వ్యవసాయశాఖ, సోవియట్ దేశ విజ్ఞానశాస్త్ర పరిషత్తు మొక్కల సంరక్షణ సంస్థకుచెందిన విజ్ఞానశాస్త్రవేత్తలుయీయంత్రాన్ని డిజైనుచేశారు

గ్రామాల ఆర్థిక పరిస్థితి బాగుపడాలి

ప్రతి అంగుళంనేల సస్యశామనుకోరుతున్నదని ఆచార్యభావే

గౌహతి జూన్ 18

భారతదేశం అభివృద్ధి సాధనకై చేస్తున్న కృషి ప్రపంచ ప్రజల ఆకర్షిస్తున్నదని ఐతే భారతదేశము సరైన ఆర్థిక శాంతిపథకై ఆత్మపరిశీలనచేసుకోవలసిందిగా అవసరమని ఆచార్య వినోబా భావే ఇక్కడ అన్నారు.

ఉత్తర గౌహతిలో ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రీ భావే భారతదేశపు గ్రామాల ఆర్థిక పరిస్థితి బాగు పడాలని అంతవరకు దేశాభివృద్ధి శూన్యమని అన్నారు. మన దేశములోని ప్రతి అంగుళం భూమి సస్యశామనుకోరుతున్నదని బాగా కష్టపడితేనే ఎక్కువ పండించగలుగుతామని అన్నారు.

నిన్న ఉదయము ఇక్కడికి వచ్చిన భావేకు ప్రజలు బహ్మాండమైన స్వాగతము ఇచ్చారు. బాగా వర్షము పడుతున్నను ప్రజలు వీరి సమావేశానికి హాజరయినారు.

అధిక పన్నుల నిరసనోద్యమం

బిహార్ లో కమ్యూనిస్టు పార్టీచే ప్రారంభం

పాట్నా జూన్ 18

కొత్తగా విధింపబడిన పన్నులు రైల్వే ప్రయాణికుల రేట్లు మరియు సామాగ్రి రవాణా ఛార్జీల హెచ్చింపుపై బిహార్ కమ్యూనిస్టు పార్టీ ఇందోళన ఉద్యమాన్ని ప్రారంభించింది. బహిరంగసభలలో ఈ ఉద్యమాన్ని ఎస్. ఎస్ బెనర్జీ ఎం పి ప్రారంభోత్సవం చేశారు.

బిహార్ రాష్ట్రపు వివిధ ప్రాంతాలలో బహిరంగ సభలు మరియు ప్రదర్శనలు జరుపుటకు కొత్త పన్నులపై ఆక్షేపణ తెలుపుటకు బిహార్ కమ్యూనిస్టుపార్టీ నిర్ణయించింది. ఈ బహిరంగ సభలలో ఆమోదింపబడిన తీర్మానంలో కొత్త పన్నుల ప్రతులు తగ్గింపలేరని కేంద్ర ఆర్థిక మంత్రి ఈపుడు చేసిన కొత్త పన్నులలో మినహాయింపు ఒకటి గూడా లేదు ఒక తీర్మానం ఆమోదింపబడినది.

ప్రజావ్యతిరేక పన్నుల విధానాన్ని మానాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సమావేశం కోరింది.

పూనాలో సైకిళ్ దుకాణాల హడ్తాళ్

పూనా జూన్ 18

సైకిళ్ళపీద, వాటి భాగాలమీద అమ్మకంపన్ను హెచ్చింపునకు నిరసనగా నిన్న పూనానగరంలోని మొత్తం నెయ్యి సైకిల్ దుకాణాలు హడ్తాళ్ జరిపాయి పూనా కిరాయి సైకిల్ దుకాణదారులు మరమ్మతుదారుల సంఘం ఆధ్వర్యాన ఊరేగింపు కూడా జరిగింది

అజిత్‌సింగ్ విశాఖలు సభ

(గోలకొండ పత్రిక ప్రతినిధి)

విజయవాడ, జూన్ 18

విజయవాడ పట్టణాన్ని రమణీయంగా తయారుచేసేందుకు అనేక పథకాలను ప్రారంభించిన విజయవాడ మున్సిపల్ కమిషనర్ స్పెషలాఫీసరు శ్రీ అజిత్‌సింగ్ విశాఖపట్నం బదిలీ అయి వెళ్ళారు. ఆయన గౌరవార్థం నిన్న సాయంత్రం గాంధీ మున్సిపల్ హైస్కూలులో ఆయన వారంవారి దుబారాగిరి ఈ విందులో మాతన స్పెషలాఫీసరు శ్రీ బషీర్ అహ్మద్ కూడా పాల్గొన్నారు

విజయవాడలో ముఖ్యంగా ముదికి పేటల నిర్మూలనా, నీటిసరఫరా అభివృద్ధి, స్టేడియం నిర్మాణం, ఈతకొలను ఆటోస్టేయంల నిర్మాణం, మురికివాడలకి నూతన కార్యాలయాలు మొదలైన పథకాలను ఆయన హయాంలో ప్రారంభించారు

ఇవన్నీ లోగడ మున్సిపల్ కౌన్సిళ్లలో ఆమోదించినవేనని శ్రీ గణపతిరావు పాత్రుడు చైర్మన్‌గా విజయవాడ అభివృద్ధికి చేసిన సూచనలు చాలా బాగున్నాయని ఇందుకోసం తన్వి పట్టణాన్ని విస్తృతం చేయాలని పథకం ఉత్తమోత్తమమైనదని శ్రీ సింగ్ ఉపన్యసించారు. విజయవాడట్ల తనకు ఎంతో ప్రత్యేకాభిమానం వున్నదనీ దానిని దేశములో అత్యంత రమణీయమైన పట్టణంగా తీర్చి దిద్దవచ్చునని ఆశిస్తున్నారు

కొత్త స్పెషలాఫీసరు శ్రీ బషీర్ అహ్మద్ తర్వాత ప్రసంగిస్తూ తన సాయశక్తులా విజయవాడ ప్రజలకు పనులు చేకూర్చేందుకు కృషిచేస్తానన్నారు.

డిప్యూటీ కమిషనర్ సయ్యద్ అహ్మద్ అజిత్‌సింగ్ వద్దతిని చేయడం తమ అదృష్టమనీ, అతడు సమర్థుడని ప్రశంసించారు

శ్రీ అజిత్‌సింగ్ గౌరవార్థం అరండల్ సత్రంలో శ్రీ మల్లెల శ్రీరామమూర్తి, ఎన్.ఎం.ఎ. బుద్దూసాగారు ఏర్పాటుచేసిన సాయంత్రం అల్పాహారవిందుచేశారు

నిన్న సాయంకాలం ఆయనవిశాఖపట్నం బయలుదేరి వెళ్ళారు.

కంతసప్పి ధనుర్వాతాలు

న్యూఢిల్లీ, జూన్ 18

మాస్కో, యుఫా (బషీర్కోరియా) లలోని పరిశోధక సంస్థలు కంతసప్పి ధనుర్వాతాల మందుల తయారికి ఒక కొత్త పద్ధతిని రూపొందించాయి. సోవియట్ దేశానికిచెందిన వంధ్యోమ్మిది వైజ్ఞానిక సంస్థల శాస్త్రవేత్తలు యీ కొత్త పద్ధతిని గురించి తెలుపుతూ తమకు ఇప్పటికే యీ మందులు తయారుచేయడం తమ అదృష్టమనీ, అందుకు సమర్థులమని ప్రకటించారు

ద్రవిడనాడు డిమాండును అంగీకరించవీలులేదు

ముఖ్యమంత్రి కామరాజ్ స్పష్టీకరణ

మదురై, జూన్ 18

ద్రవిడమున్నేత్ర కజగంయొక్క ద్రవిడనాడు డిమాండును ఏమాత్రం అంగీకరించడానికి వీలులేదని మద్రాస్ ముఖ్యమంత్రి కె కామరాజ్ గత రాత్రి ఇక్కడ తెలిపారు.

ఈమధ్య జరిగిన జనరల్ ఎన్నికలలో ద్రవిడమున్నేత్ర కజగానికి లభించిన ప్రజాబలం ద్రవిడనాడును ప్రజాసామాన్యం బలపరుస్తున్నదనడానికి నిదర్శనమని ఆపార్టీచేస్తున్న ప్రచారం యుక్తి యుక్తమైనదికాదని వీరన్నారు.

మదురై పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేయబడిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ మద్రాస్ ముఖ్యమంత్రి కామరాజ్ 1957 ఎన్నికలలో కన్నా ద్రవిడ మున్నేత్ర కజగానికి పదిహేడు లక్షల ఓట్లు ఎక్కువ వచ్చినమాట నిజమేనని కాంగ్రెస్ గూడా 1957 ఎన్నికలలోకన్నా మద్రాస్ రాష్ట్రంలో పదిలక్షల ఓట్లు అధికంగా సంపాదించిందని కాని 12 స్థానాలు కోల్పోయిందని తెలిపారు, కాంగ్రెస్ కన్నా డి.ఎమ్.కె ఏడు లక్షలఓట్లుఎక్కువ గెలవగలిగిందంటే దానికి కారణం స్వతంత్రపార్టీ ముస్లిం లీగ్‌లనుండి దానికి లభించిన పద్దతే- 1957 ఎన్నికలకన్నా డి. ఎమ్. కె. 6 స్థానాలు ఎక్కువ గెలవగలిగింది. మిగతా పార్టీలన్నీ నిస్పృహలోనయి కాంగ్రెస్‌ను వ్యతిరేకించి డి ఎమ్ కె ను బలపరిచినవి అని కామరాజ్ అన్నారు.

మెట్‌పల్లి సమితిలో ప్రగతి కార్యక్రమం

అమలుకు ప్రముఖుల సమావేశం

కరీంనగర్, జూన్ 18

హైదరాబాదు ఖాదీ సమితి మెట్‌పల్లి పంచాయతీ సమితి మధ్య తృప్తికరమైన సమైక్య సహకారం సాధించి తద్వారా మెట్‌పల్లి సమితి ప్రాంతములో సమ్యక్ ప్రగతి కార్యక్రమం అమలు జరుపుటకై యీనెల 18వ యిక్కడ ఖాదీ కార్యాలయంలో జరిగిన చర్చలలో స్వామి రామానంద తీర్థ, రాష్ట్రీయ సమాచారశాఖల మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ విజయరాంరావు హైదరాబాదుఖాదీసమితి కార్యదర్శి శ్రీ రామోదర్ పంగేకర్, మెట్‌పల్లి పంచాయతీ సమితి సభ్యులు పాల్గొన్నారు

చర్చల సమావేశానికి శ్రీ రామానందతీర్థ అధ్యక్షత వహించారు-సమావేశం ప్రారంభమయ్యే సమయంలో ఖాదీ కార్యాలయంలో నిర్వహించబడ్డ సామూహిక సూత్రయజ్ఞంలో శ్రీ రామానందతీర్థ పాల్గొన్నారు- న్యాయ సమాచారశాఖ మంత్రి శ్రీ పి-వి- ఖాదీ కార్యాలయానికి రాగానే ఆయనను సంస్థ మేనేజర్ శ్రీ బి రామమూర్తి, రామోదర్ పంగేర్కర్ ప్రభృతులు పుష్పమాలలంకృతులు చేశారు- సమావేశములో మెట్‌పల్లి సమితి గ్రామాలలో సమీకృత అభివృద్ధి కార్యక్రమము అమలుకు నిర్ణయాలు తీసుకోబడినవి-

తాండూరులో ప్రక్షాళికల మంత్రికి సన్మానం

క్రైస్తవ సమాజ సభ్యులచే

హైదరాబాద్, జూన్ 18

తాండూరులో జరిగిన కంపోస్టు వారం సందర్భంలో నిర్వహించబడ్డ పోటీలలో పాల్గొని వాటిలో ప్రథమ బహుమతి పొందిన వగిడ్వాల్ పంచాయతీకి రాష్ట్ర ప్రక్షాళిక మంత్రి డా॥ యం. చెన్నారెడ్డి మొన్న షీల్డును బహూకరించారు. ప్రక్షాళికమంత్రి డా॥ చెన్నారెడ్డి ఆ రోజున జరిగిన పంచాయతీ సమితి కాంగ్రెసు పార్టీ సమావేశానికి హాజరైనారు. తాండూరు సమితి అధ్యక్షులు శ్రీ యం. మాణిక్ రావు ప్రక్షాళికల మంత్రికి స్వాగతం చెప్పారు హైదరాబాదు జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ యం. భోజ్ రెడ్డి కూడ సమావేశానికి హాజరైన ప్రముఖులలో కలరు

తాండూరులోనిక్రైస్తవులు ప్రక్షాళికలు పంచాయతీరాజ్ శాఖలమంత్రి డా॥ యం. చెన్నారెడ్డికి మొన్న ఘన స్వాగతమిచ్చారు.

రాష్ట్రమంత్రి డా॥ చెన్నారెడ్డి మెథడిస్టు హైయ్యర్ సెకండరీ స్కూలుకు రాగా ఆయనకు ఘనంగా సన్మానము చేయబడినది. శ్రీ బి డి పాల్ ముఖ్యఅతిథికి స్వాగతంచెప్పి హైయ్యర్ సెకండరీ స్కూలు సాధించిన ప్రగతిని వివరించారు. ప్రస్తుత మీ సంస్థలోని విద్యార్థుల సంఖ్య 467 అని ఆయన తెలియ చేశారు డా॥ చెన్నారెడ్డి తమకు క్రైస్తవ సమాజ సభ్యులు చేసిన సత్కారానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఎలక్ట్రానిక్ మెదడు

మాస్కో, జూన్ 18

లిథియా ప్రభుత్వ విశ్వవిద్యాలయం గణకకేంద్రంలో యిప్పుడు బి. ఇ. ఎస్ ఎమ్-2 విద్యుత్ గణకయంత్రం పనిచేస్తున్నది. ఈ ఎలక్ట్రానిక్ మెదడును ఉపయోగించి రిగాకు చెందిన గణితశాస్త్రజ్ఞులు నలభై యంత్రాగారాలు వైజ్ఞానిక పరిశోధనా సంస్థలకు యెదురయిన 150 సమస్యలను పరిష్కరించారు.

గణకకేంద్రం డైరెక్టర్ ఇలా అన్నారు. "మేము అనేక సమస్యలను పరిష్కరించవలసిఉన్నది. ఉదాహరణకు అనేక అంతస్థుల యంత్రాగార భవనాల నిర్మాణ సమస్యలు ఉన్నాయి అటువంటి భవనాల వివిధ భాగాల పటుత్వానికి సంబంధించిన పెద్ద పెద్ద లెక్కలను చేయవలసి ఉంటుందిఇకముందు "ఎలక్ట్రానిక్ మెదడు' 200-800 డిగ్రీలను పరిశీలించి వాటిలో పరైనవానిని యెంపికచేయవలసి ఉంటుంది. దీనివల్ల మిలియన్లకొలది రూబుళ్ళఆదా జరుగుతుంది.

గనిలో టెలివిజన్

యుజునో-కొంబిన్స్కి(రష్యన్ సమూహ్య మధ్యప్రాంతం) గని క్రమింగ్ విడ్రగేడింగ్ విభాగంలో పారిశ్రామిక టెలివిజన్ ప్రవేశపెట్టబడింది. ఇక్కడ పెద్దెమిది ట్రాన్స్‌మిటింగ్ కెమేరాలు యేర్పాటు చేయబడ్డాయి. ఏ యే ప్రాంతాల్లో యేమిజరిగుతున్నదీ అంతా టెలివిజన్ తెరమీద కనబడుతూ ఉంటుంది.

రక్తానికిబదులుగా 'పోలివ్నెల్'

న్యూఢిల్లీ, జూన్ 18

మాస్కోలోని బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్ పరిశోధనాసంస్థ రక్తానికిబదులుగా ఉపయోగించటానికి "పోలివ్నెల్" అనే ఒక కొత్తరక

హైదరాబాదు-ఎ

20 జూన్ బుధవారం

405.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాత్. 6-35 భక్తి రంజని. 6-55 కార్యక్రమ వివరణ. 7-00 తె-వా. 7-15 సం గీ త శిక్షణ (విజయవాడ నుండి రిలే). 7-30 వి. వి. వెంకటేశన్. 8-00 ఆం-వా. 8-15 హిం-వా. 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ రాగవిహార్. 8-45 వర్తిపార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి రిలే). 1-00 మహిళాసమాజం. 1-30 ఉత్తమ రావ్ పాటిల్: ఖ యా ల్. 1-50 తె-వా. 2-00 హైదరాబాద్ వి వలె. 2-10 ఉ-వా. 2-30 హైదరాబాద్ వి వలె. 2-30 వా తా వ ర ణ సూచన. ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థా ని క వార్తకటనలు. 6-05 ప్రాంతీయ వార్తలు. 6-15 కన్నడలోతలకు. 7-00 తె-వా. 7-15 అదాబ్ ప్రదాబ్- తెలుగూ శా స్త్రీ య సా హి త్య ఉదాహరణాత్మక వర్తిసంగము (హిందీ) వి రామమూర్తి "రేణు". 7-30 ప్రాంతలుకోరినపాటలు 8-00 అంతర్జాతీయ నాటిక రచన: వి ఎస్. వి. దీక్షితులు "ఉపశ్రీ". 8-30 ఆంగ్లములో. 8-40 అలీఅక్బర్ ఖాన్: సరోద్ 8-55 పార్లమెంటులో నేడు. 9-00 ఆం-వా 9-15 ఉ-వా. 9-30 ఢిల్లీనుండి రిలే 9-45 సుగంధసంగీత్. 10-00 ఉత్తమ రావ్ పాటిల్: ఖ యా ల్. 10-30 వా తా వ రణ సూచన. ప్రసారసమాప్తి.

హైదరాబాదు-బి

60.12 మీ (4990 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాదు ఎ వలె. 7-45 ప్రసార సమాప్తి.

(49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎవలె. 8-45 ప్రసారసమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ: 12-30 హైదరాబాద్ ఎ వలె. 2-10 వి.వి. వెం క టే శ న్. 2-30 వాతావరణసూచన. ప్రసారసమాప్తి

50.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాద్ ఎవలె 6-15 గ్రా మ స్థు ల కార్యక్రమము. 7-00 తె-వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము. 7-30 హైదరాబాద్ ఎ వలె. 9-15 శాస్త్రీయ్యపదాలు: జయలక్ష్మి సంతానం. 9-30 హైదరాబాద్ ఎవలె. 10-30 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 సుప్రోదయం. 6-35 భక్తి రంజని (హైదరాబాద్ నుండి రిలే). 6-55 ప్రసారవిశేషాలు. 7-00 తె-వా. 7-15 సంగీత శిక్షణ. 7-30 హైదరాబాద్ వలె. 8-00 ఆం-వా. 8-15 హిం-వా. 8-30 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము. 1-00 మ హి ళా సమాజము

కావలెను

నూర్జహాన్ టీ మరియు గౌరీ శాఖీ టాన్లెట్లను నికింద్రాబాద్ మరియు హైదరాబాద్ ప్రాంతములలో అమ్ముటకు క్యాష్ సెక్యూరిటీ నివ్వగల డిస్ట్రిబ్యూటరు లేక డిపో మేనేజరు.

వ్యక్తిగతముగా సంప్రదించండి

నూర్జహాన్ టీ సప్లయింగ్ కంపెనీ సేల్స్‌డిపో

4104, మారుతీస్ట్రీట్ సికింద్రాబాద్

రాజ్యసభకు డా॥బి. రామకృష్ణారావు ఏకగ్రీవంగా ఎన్నిక

మెసర్స్ కల్పసూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ అండ్ కమీషన్ ఏజంటు

ఫోన్ నెం. 4412

హైదరాబాద్, జూన్ 18

(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు	
పాలకుర్తి బియ్యం	54-00 58-00
గుజ్జలు	60-00 61-00
నెం. 19 నెంబర్లు	51-00 57 00
దొడ్డు బియ్యం	48 00 51.00
గర్కలు	50-00 52.00
వానకరాలు	55-00 60-00
జంగారు తీగెలు	64-00 67-00
గొట్టెబియ్యం	42-00 46-50
24 నెంబర్లు	65-00 67.00
ఎస్.కె.కె. బియ్యం	68-00 66.00
కొత్తసాంబర్లు	66 00 79-00
పాతసాంబర్లు	86-00 94-00
కుసుమ బియ్యం	58-00 59-50
పచ్చజొన్నలు	38-00 40-00
చట్టజొన్నలు	39-00 42.00
తెల్లజొన్నలు	46-00 50-00
పసుపు	156-00 167-00
కందులు పెద్దవి	51-00 54.00
కందులు చిన్నవి	46-50 49.00
మినుములు	74-00 81-50
పెసగలు	43-00 45-50
పెసలు	48-00 52-00
ఉలవలు	29 50 32-00
తెల్లం	48-00 51-00
మిరపకాయలు	140-00 215-00
చింతపండు	65-00 95-00
వుల్లిగడ్డ	14-00 17-00
యెల్లిగడ్డ	82-00 89-00
తెల్లనువ్వులు	104-00 185-00
ఆముదాలు	58-00 61-00
ధనియాలు	62-00 68-00
కుసుమలు	54-00 56-00
ఇలాతిపల్కు పెద్దది	100-00 102-00
ఇలాతిపల్కు నం: 18	74 00 81-00
జన్న గోధుమలు	61-00 69 00
కర్ఖతి గోధుమలు	49-00 58-00
పత్తిగింజలు	56 00 4 -00
కందిపప్పు పెద్దది	70 00 72-00
కందిపప్పు చిన్నది.	63 00 65-00
పెసగపప్పు	52-00 55-00
మినుపపప్పు	108-00 110-00
పెసరపప్పు	68-00 70-00
పల్కునూనె 10 కిలో	18-25 18-81
లల్లిపిండి	27-00 27-12

(హైదరాబాద్ నుండి రిలే). 1-30 మణిమాల ఇతర ప్రాంత సంగీతము (పంజాబ్). 1-50 తె-వా. 2-00 వాతావరణసూచన. ప్రసారసమాప్తి.

సా: 6-00 స్థానికవార్తకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు. 6-15 గ్రామస్థుల కార్యక్రమము. 7-00 తె-వా. 7-15 గ్రా మ స్థు ల కార్యక్రమము. 7-30 బొమ్మరిల్లు పాటలు 7-45 లలితసంగీతము: ఎం దుర్గా ప్ర సా ద్. 8-00 నాటిక (హైదరాబాద్ నుండి రిలే). 8-30 ఎ ఐ ఆర్. వాద్యబృందం 8-55 ఢిల్లీనుండిరిలే. 9-00 ఆం-వా. 9-15 లలిత సంగీతం: ఎం, దుర్గాప్రసాద్. 9-30 ఢిల్లీ నుండి రిలే. 9-45 వి.ఎల్. జానకిరామ్: వీణ. 10 30 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య

ఫోన్ నెం. 4890

హైదరాబాద్, జూన్ 18

బంగారం 10 గ్రాం	125 25
ఆశోక్ చిప్	125-50
నవరసు	95-00
వెండి (100)	215-00
వెండిచిల్లర	2-20

ఆడిటర్ జనరల్ అధికారాలు, విధులు

మంత్రివర్గం పరిశీలిస్తున్నదని

లోకసభలో ఆర్థికమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 18

భారతదేశ కంట్రోలర్ మరియు ఆడిటర్ - జనరల్ యొక్క అధికారములను, విధులను నిర్వచించు సమస్యను మంత్రివర్గం పరిశీలించుచున్నదని, త్వరలో పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టబడుచున్నదని ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి నేడు లోకసభలో తెలిపారు.

ప్రభుత్వం యీవిషయమై కంట్రోలర్ మరియు ఆడిటర్ - జనరల్‌తో సంప్రదిస్తున్నదని యింతవరకే కొన్ని అంశాలు తయారు చేయబడినవని శ్రీ నాథ్ పాయ్ ప్రశ్నకు మంత్రి తెలియజేశారు.

రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ యీమధ్య ఆడిటర్ జనరల్ విధులపై వెలిబుచ్చిన అభిప్రాయాలపై ఆడిటర్ జనరల్ నుండి ఆర్థిక మంత్రి ఒక ప్రకటనను కోరాలని వేసిన ప్రశ్ననుమతించినందుకు 20నిమిషాలపాటు మర్షణ జరిగింది.

మిగ్ విమానాల కొనుగోలు

ఇంకా తేల్చబడలేదని

మీనన్ ప్రకటన

లండన్, జూన్ 18

సోవియట్ యూనియన్ నుండి మిగ్ ఫైటర్ విమానాల కొనే విషయమై ఇంకా ఎట్టి నిర్ణయం తీసుకోబడలేదని తాము న్యూయార్కు నుండి వెళ్ళిన తర్వాత బహుశః నిర్ణయం తీసుకోబడవచ్చునని భారత రక్షణమంత్రి శ్రీ వి కె కృష్ణమీనన్ ఇక్కడ తెలిపారు.

న్యూయార్క్‌కు వెళ్ళుతూ ఇక్కడ ఆగిన మీనన్‌ను పత్రికా ప్రతినిధులు యూరోపు ఉమ్మడిమార్కెటు భారత రక్షణ అంశాలపై ప్రశ్నలు వేయగా వాటికి సమాధానమివ్వ నిరాకరించారు.

బొకారో కర్మాగార నిర్మాణానికి సర్వే

జూన్ 21 న అమెరికా

నిపుణుల రాక

న్యూఢిల్లీ జూన్ 18

బొకారోదగ్గర నిర్మించుటకు తలపెట్టిన ఉక్కు కర్మాగారాన్ని గూర్చి సాంకేతిక, ఆర్థిక సర్వే జరుపునిమిత్త అమెరికా అంతర్జాతీయాభివృద్ధి సంస్థ అంపిన ఉక్కు నిపుణులు జూన్ 21న ఇచటికి వస్తున్నారని ఉక్కు, భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు లోకసభలో ఒక సభ్యునకు తెలియజేశారు.

"అమెరికా సహాయము లభించకున్నా బొకారో కర్మాగారం నిర్మించబడుతుందా?" అని శ్రీ యం కె కుమారన్ అడుగగా శ్రీ సుబ్రహ్మణ్యం కొనసాగిన సమాధానమిచ్చారు.

యుద్ధప్రమాద నివారణలో తటస్థ రాజ్యాల కృషి

కాసాబ్లాంకా రాజ్యాల ప్రశంస

కెయిరో, జూన్ 18

యుద్ధప్రమాద నివారణలో తటస్థ రాజ్యాల కృషి సఫలీకృతమవుతున్నదని అంతర్జాతీయ పరిస్థితి అభివృద్ధి చెందుతున్నదని కాసాబ్లాంకా గ్రూపు ఆఫ్రికా రాజ్యాలు నిన్న ప్రకటించాయి.

ఇచ్చట ఈ రాజ్యాల పొలిటికల్ కమిటీ సమావేశమయిన తరువాత అంతర్జాతీయ పరిస్థితి బాగుపడిందని తమ కమ్యూనిక్‌లో తెలిపాయి. తూర్పు పశ్చిమ రాజ్యాల కూటములమధ్య సమరస భావాన్ని సృష్టించడంలో తటస్థ రాజ్యాలుకృషి చేస్తున్నాయని ఇందువల్ల అన్ని రాజ్యాల స్వేచ్ఛ అభివృద్ధి చెందుతున్నదనిగూడా ఈ రాజ్యాలగ్రూపు అభిప్రాయపడుతున్నది.

కాసాబ్లాంకా రాజ్యాల కూటమిలో ఘనా, గిని, మొరాకో, ఐక్య అరబ్ రిపబ్లిక్, అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వం, మాలీ రాజ్యాలు ఉన్నాయి.

పరోక్ష పన్నుల హెచ్చింపు

ప్రభుత్వానికి భారత

కమ్యూనిస్టుపార్టీ ఆక్షేపణ

న్యూఢిల్లీ జూన్ 18

కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు పరోక్ష పన్నుల భారాన్ని పెంచినందుకు రైల్వేరేట్ల హెచ్చించినందుకు భారత కమ్యూనిస్టుపార్టీ ఇక్కడ బహిరంగ సభలో ఆక్షేపణను తెలిపింది. ఈసమావేశానికి పార్లమెంటులోని కమ్యూనిస్టు గ్రూపునాయకుడు ఎ కె. గోపాలన్ అధ్యక్షత వహించారు. పరోక్ష పన్నులతో ధరలు గూడా అధికంగా పెరిగి జీవితావసర వస్తువులు ప్రజలకు అందుబాటులో లేకుండా పోతున్నాయని అందువల్ల సామాన్య ప్రజల జీవితం దుర్భరంగా తయారవుతున్నదని ఈ సమావేశంలో ఆమోదింపబడిన ఒక తీర్మానంలో తెలుపబడింది.

ప్రజలు ఈపన్నుల ఉపసంహరణకు ఆందోళన జరుపాలని కోరబడింది.

నగర పాఠశాలల్లో ప్రవేశానికి రద్దీ

హైద్రాబాద్, జూన్ 18

నగరంలో యే పాఠశాలదగ్గరకు వెళ్ళిచూచినా ప్రవేశానికి విద్యార్థుల రద్దీ చాలాయున్నది. ప్రభుత్వ ప్రమేటు పాఠశాలలలో తగిన స్థలంలేక ప్రవేశానికోరు విద్యార్థులకందరికి సీట్లు దొరుకుతాయనే నమ్మకంలేదు. ప్రభుత్వం యీమధ్యే ఒక ప్రకటన ద్వారా ప్రవేశానికివచ్చు విద్యార్థులందరికీ పాఠశాలలందు ప్రవేశమివ్వాలని ప్రధానోపాధ్యాయులను కోరింది. కాని అదనంగా తరగతులను ఏర్పాటు చేయుటకు స్థలంలేకుంటే ప్రధానోపాధ్యాయులు యెలా ప్రవేశమిస్తారు. ఈ సమస్యను తీర్చుటకు కొన్ని పాఠశాలలందు షిఫ్టుపద్ధతిన తరగతులను యేర్పాటు చేయాల్సివస్తుంది. కనుక విద్యాశాఖ అందుకై కొన్ని పాఠశాలల కనుమతియ్యాల్సిన అవసరముంది.

సుల్తాన్‌బజారు పాఠశాలలో 9 వ తరగతికై దాదాపు 10 మంది దరఖాస్తులు పెట్టారని తెలిసింది. ప్రధానోపాధ్యాయులు విద్యాశాఖకు వ్రాశారట. ఈ పాఠశాలను విస్తరించుటకు అసలు అవకాశమేలేదు కనుకషిఫ్టుపద్ధతి నమలుపరచకున్న అందరికీ ప్రవేశం లభించదు. నగరంలో మరికొన్ని పాఠశాలలలోగూడ షిఫ్టుపద్ధతి అవసరమే. ప్రభుత్వం యీ విషయమై వెంటనే శ్రద్ధవహించి అయా పాఠశాలలనుండి నివేదికలు తెప్పించుకుని షిఫ్టు పద్ధతికి పరిమితి నియాలని చాలామంది తలిదండ్రులు అభిప్రాయపడుచున్నారు.

దోమల్‌గూడాలో గైడ్ కెప్టెన్లకు శిక్షణ

హైద్రాబాద్, జూన్ 18

దోమల్‌గూడాలో ఈ నెల 7 వ తేదీనుంచి 16 వ తేదీవరకు హెడ్ క్వార్టర్సు కమిషనర్ కుమారి డి, ఎస్ లతడవాలాచే భారీయెత్తున నిర్వహించబడ్డ గైడ్ కెప్టెన్ల ట్రిలిమినరీ ట్రైనింగ్ క్యాంపులో హైదరాబాదు, నికింద్రాబాద్, విశాఖపట్నం, కొత్తగూడెం, విజయవాడ, నిజామాబాదు, గోవా, ఢిల్లీ, కేరళ, నీలగిరి ప్రాంతాలనుంచి వచ్చిన గైడ్లకు కెప్టెన్లకు శిక్షణ యివ్వబడినది. ఈ కార్యక్రమాన్ని స్కౌట్సు స్టేట్ కమిషనర్ శ్రీ ఎస్. యం. హెచ్. నళినీ అధ్యక్షత వహించారు. క్యాంపు ముగింపురోజున జరిగిన సభలో శిక్షణపొందిన గైడ్లకు శ్రీమతి రంజీ సర్టిఫికెట్లను బహూకరించారు.

భారతనౌకనుండి 2 వేల తులాలబంగారం పట్టుబడి

బొంబాయి, జూన్ 18

గతశనివారం "సర్దార్ పటేల్" అను భారతనౌక ఇంజన్‌రూమ్‌నుండి బొంబాయి కస్టమ్స్ అధికారులు రు. 2.6 లక్షల విలువగల దాదాపు 2000 తులాల బంగారాన్ని వశపరచుకున్నది.

ఇంగ్లీషు జాతీయ ఐక్యతకు వ్యతిరేకమట

విచ్ఛిన్నతా ధోరణులు పెరుగుతున్నాయని సోషలిస్టుపార్టీ

లక్నో, జూన్ 18

దేశంలో విచ్ఛిన్నతా ధోరణులు కాన్పిస్తున్నాయని జాతీయ పరిస్థితి క్రమంగా క్షీణదశకు వస్తున్నదనిసోషలిస్టుపార్టీ నేషనల్ కమిటీ నేడు సూచించింది.

ఇంగ్లీషుభాష ఉన్నంతవరకు జాతీయ ఐక్యత పొసగదని వివిధ రాష్ట్రాలమధ్య ఐక్యతాభావానికి దోహదకారి అగు భాషాభివృద్ధికి ఇంగ్లీషు ఆటంకంగా ఉన్నదని ఈకమిటి అభిప్రాయపడింది.

వచ్చే డిసెంబర్‌లో ఆంధ్రలో ఇంగ్లీషును భారతదేశంలో రద్దుచేయాలని ఒక సభను జరుపుటకు ఈకమిటి నిర్ణయించింది.

న్యూయార్క్‌కు కృష్ణమీనన్ రాక

భద్రతామండలి సభ్యులతో సంప్రదింపులు

న్యూయార్క్, జూన్ 18

భద్రతామండలిలో కాశ్మీర్ సమస్యపై జరిగేచర్చలో పాల్గొనడానికి భారత రక్షణమంత్రి శ్రీ వి కె కృష్ణమీనన్ నిన్న ఇక్కడికివచ్చారు.

ఇక్కడికి రాగానే శ్రీ మీనన్ భద్రతామండలియొక్క ఐర్లాండ్ సభ్యుడు ఫ్రెడిక్ హెచ్. బోలాండ్‌తో సంప్రదించారు ఇంకా భద్రతామండలిలోని వెనిజులాతదితర దేశాల ప్రతినిధుల కలుసుకున్నారు.

కాశ్మీర్‌పై రేపు మంగళవారము జరిగే భద్రతామండలి చర్చలో ఐర్లాండ్ వెనిజులా ప్రతినిధులుప్రధాన పాత్రను వహింపగలరని తలచబడుచున్నది. మండలిలోని ఇట్టి చిన్న దేశాల సహాయంతో పాకిస్తాన్ ఆటను కట్టింపాలని, యునైటెడ్ స్టేట్సు పాకిస్తాన్‌కు మద్దతు ఇస్తున్నందున భారతదేశానికి వ్యతిరేకంగాలేక అంగీకార యోగ్యం కాని ఎట్టితీర్మానం ప్రతిపాదింపబడకుండా ఉండుటకు రక్షణమంత్రి కృష్ణమీనన్ ప్రయత్నించగలరు. న్యూయార్కు విమానాశ్రయములో కృష్ణమీనన్ పైప్రశ్నల వర్షం కురిపించి రమ్మన్ మిగ్ విమానాల కొనుగోలు గూర్చి సమాచారంలాగ ఒక పత్రికా ప్రతినిధి ప్రయత్నించగా మీనన్ అతనికి ఎట్టి అవకాశాన్ని ఇవ్వలేదు.

ఇద్దరు కార్మికుల మృతి

అమ్మారాబాద్, జూన్ 18

ఇక్కడ మిల్లు కాంపౌండులోగల ఒక ఇల్లులోని కొంతభాగం కూలిఇద్దరు కార్మికులు చనిపోయారు. ఈ ఇంటిని దగ్గరు పనివారలు మరమ్మతు చేస్తుండగా ఈప్రమాదం జరిగింది.

సి. ఐ. బి. ఇండ్లలోగల అక్రమ కిరాయదార్లు

తొలగించుటకు హౌసింగు బోర్డు చర్య

హైదరాబాదు, జూన్ 18

నగరములోఉన్న సుమారు 4000 సి. ఐ. బి. ఇండ్లలో దాదాపు 25 శాతము అక్రమముగా కిరాయ నివ్వకుండా ఆక్రమింపబడ్డాయని అట్టికిరాయదారుల తొలగించుటకు గృహనిర్మాణపు బోర్డు తగిన చర్యలు తీసుకొన్నదని హౌసింగ్ బోర్డు చైర్మెన్ శ్రీ ఎ రాఘవరెడ్డి ప్రకటించారు. సి. ఐ. బి. ఇండ్లను ఇతరులకు కిరాయకు యిచ్చుట సంఘవ్యతిరేక చర్య అని శ్రీ రాఘవరెడ్డి నేడు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ వ్యాఖ్యానించారు ప్రతి పౌరునికి ఒక స్వంత గృహముండాలన్న లక్ష్యముతో గృహనిర్మాణపు బోర్డు నిర్మాణపు పథకాలను నిర్వహించుచుండగా, కొంతమంది సంఘవ్యతిరేక వ్యక్తులు హౌసింగ్‌బోర్డు నుండి ఇండ్లను స్వంత ఉపయోగము కొరకు కాక యితరులకు కిరాయ కిచ్చుటను తీవ్రముగా గర్హించారు. వీరవారికి గృహసౌకర్యాలక్రింద మలకపేటలో ఆదర్శ గుడిసెల నిర్మాణము జరుగుచున్నదని జూలై 1 న యాఖూత్‌పురములో వీదల కొరకు కమ్యూనిటీ హాలుకు శంకుస్థాపనను మున్సిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య చేయనున్నారని వెల్లడి చేశారు. హౌసింగ్ బోర్డు ఏర్పడిన రెండునంవత్సరాలలో 1న్నర కోట్ల రూపాయల వ్యయము అంచనాతో గృహనిర్మాణపు పథకములు చేపట్టబడినవని శ్రీ రాఘవరెడ్డి ప్రకటించారు. ఫీల్ ఖానాలో మురికి పేటల నిర్మూలనపుచర్య, పుతిలీ బావులీ వద్ద రంగమహల్ 6 అంతస్థుల మార్కెటునిర్మాణం ప్రతిపాదనలో నున్నాయని శ్రీ రాఘవరెడ్డి వెల్లడి చేశారు. ఇటీవల ప్రకటింపబడ్డ గృహములను కేటాయించడములో తీవ్ర సమస్య, సుమారు 125 యిండ్లు ప్రభుత్వోద్యోగులచే ఆక్రమింపబడియుండడమే అని హౌసింగ్‌బోర్డు చైర్మెన్ ఆ దోళన వెలిబుచ్చారు. యూసఫ్‌గూడ బహదూరుపురా, యాఖూత్‌పురంలో సుమారు 5 లక్షల రూపాయల అంచనాతో, 600 ఇండ్లు నిర్మాణంలో నున్నవని ప్రస్తుత కేటాయింపులో దొరకనివారు మళ్ళీ దరఖాస్తు లివ్వనక్కర లేకుండ ముందు నిర్మింపబడే గృహముల కేటాయింపు సందర్భంలో దరఖాస్తులు పరిశీలింపబడగలవని శ్రీ రాఘవరెడ్డి హామీ యిచ్చారు కేటాయింపు పద్ధతిలో ఎల్లరికి న్యాయము జరిగే పద్ధతిని బోర్డు నిర్ణయింపగలదన్నారు. హౌసింగ్ బోర్డు సభ్యుల సంఖ్య 5 నుండి 9 కు విస్తృతం చేయబడింది.

(ప్ర. వి.)

మెదక్ జిల్లాలో సాధించిన ప్రగతి

జిల్లా పరిషత్తు సమావేశంలో

పరిషత్తు అధ్యక్షుని వివరణ

మెదక్, జూన్ 18

సంగారెడ్డిలో నిన్న జరిగిన మెదక్ జిల్లా పరిషత్తు సర్వసభ్యసమావేశానికి పరిషత్తు అధ్యక్షులు శ్రీ యం భాగారెడ్డి అధ్యక్షత వహిస్తూ జిల్లాలో రూ 87 670 లు వాటా ధనం పెట్టుబడితో 84 పారిశ్రామిక సహకార సంస్థలు నిర్వహించబడుతున్నాయని వాటిలో 28.7 మంది సభ్యులున్నారని వెల్లడించారు యీ సంస్థలకు రూ 1,06 960లు గ్రాంటుగా ఇవ్వటం జరిగిందని ఆయన తెలియచేశారు ఖాదీ గ్రామ పరిశ్రమల బోర్డుయీసంస్థలకు గ్రాంట్లుగాను, ఋణరూపములోను రూ. 88,167 రూ. 2,11,56 లు మంజూరుచేసిందని పరిషత్తు అధ్యక్షులు పేర్కొన్నారు. వివిధసహకార సంస్థల ద్వారాను పరపతి సంఘాల (క్రెడిట్ సొసైటీలు) ద్వారాను సహకార కేంద్ర బ్యాంకు 1962.63 లో రూ. 57, 8 978 లు మొత్తాన్ని రైతులకు అప్పులు యిచ్చిందని 1961-62 లో రూ 49,14,518-08 న పైలు లోగడ యిచ్చిన ఋణాల బాకీను వసూలుచేసిందని ఆయన చెప్పారు.

సమావేశములో జిల్లా పరిషత్తుకు చెందిన 8 5 స్థాయీ సంఘాల సభ్యులుగా శ్రీయుతులు పి హనుమంతరావు యం పి. శివరావు పెట్కర్ లను జిల్లాపరిషత్తు సభ్యులు యెన్నుకొన్నారు.

మెదక్ జిల్లాలో శిస్తుబకాయిల వసూళ్లు

మెదక్ జిల్లాలో శిస్తుబకాయిల వసూళ్ళ కార్యక్రమంక్రింద యింతవంకు రూ 74,47,978-65 పైసలు వసూలయ్యాయని జిల్లా కలెక్టర్ శ్రీ టి. ఎస్. కపూర్ యిక్కడ తెలియచేశారు.

క్రీడా విమానం

హానోవరు, జూన్ 18

బోయింగ్ కా జూనియరు; క్రీడా విమానం ఖరీదు సుమారు 35000 రూపాయలు. అంటే ఒక పెద్ద మోటారు కారు ఖరీదు అన్నమాట. ఇద్దరు ఎక్కవచ్చును 150 హార్సు పవరు రోల్సు రాయిస్ ఇంజనుతో నిర్మింపబడినది జర్మను పారిశ్రామిక వస్తుప్రదర్శనలో దీని ప్రదర్శించారు దీ తోబాటు ఒకే పడంగల హెలికాప్టరు కూడ ప్రదర్శించారు. దీని పేరు "బో 108" బరువు 400 కిలోగ్రాములు. ఇంజను 82 హార్సు పవరు గలది.

కాశ్మీర్ లోయలో బస్సు దొర్లిపడి 23 గురి మృతి

47 గురికి తీవ్రంగా గాయాలు

జమ్మూ జూన్ 18

ఇచటికి దాదాపు 70 మైళ్ల దూరంలో గత మధ్యరాత్రి యాత్రికులబస్సు ఒకటి 800 అడుగులయెత్తునుండి ఒకలోయలోకి దొరలి పడినఫలితంగా 8 గురు చనిపోయారని, 47 గురు తీవ్రంగా గాయపడ్డారని సమాచారమందింది.

7000 అడుగుల యెత్తుపైనున్న స్థలంలో ధ్రుమహాదేవ్ మేలాలో పాల్గొనుటకు యాత్రికులు వెళ్ళుచున్నపుడు యీ ప్రమాదం సంభవించినపుడు గాయపడినవారు ఉద్ధంపూర్ వైద్యశాలలో చేర్పబడ్డారు.

ఆరుగురు దోపిడి దొంగల వధ

జబల్‌పూర్, జూన్ 18

సాగోర్ జిల్లాలోనిఖిల్లాగ్రామంలో పోలీసులకు దోపిడి దొంగలకు జరిగిన మర్షణలో దోపిడి దొంగ గంగారామ్ అహిర్ అతని ఐదుగురు అనుచరులు వధింపబడినారు.

ఈ గ్రామంలోపై దొంగల ముఠా ప్రవేశించి దోపిడి చర్యకు తలపడగా థంగార్ పోలీస్ స్టేషన్ నుండి సాయుధ పోలీసులు వెంటనే వచ్చి వీరితో తలపడినారు.

చిన్నపిల్లల ప్రశ్నోత్తరాలు

1. తల్లికోట యుద్ధము ఏ సంవత్సరమున జరిగినది?

2. ఏది మంచి క్రీమ్ మిల్క్ టాపీ?

2. ఎల్లా క్రీమ్ మిల్క్

1. 1565 క్రీ శ.

నైజామ్ సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్, హైదరాబాదు (ఎ.పి.).

NSZ-1312 TG

18వ సంయుక్త వారం!

బి. ఎ. ఎస్. ప్రొడక్షన్స్:

భీష్మ

రాహత్ మహల్ - ముషీరాబాద్

విజయలక్ష్మి- అమీర్‌పేట్

ఆటలు: 6-00, 9-30.

9 వ హారం: మార్కండేయ— వరంగల్

మరియు శ్రీ వెంకటలక్ష్మి- ఖమ్మం తీరందాజ్- కరీంనగర్

—పూర్ణా రిలీజ్.

4 వ మహత్తర వారం

శాస్త్రీయమైన సంగీతమునిచ్చే నిపుణులు: శంకర్ టైటిల్.

ప్రకాష్ పిక్చర్స్:

హరియాలి-ఔర్-రాస్తా

తా: మాలాసిన్హా, మనోజ్‌కుమార్, శశికళ, హెలెన్, ఓంప్రకాష్.

బసంత్ — హైద్రాబాద్ ఫోన్: 84472 — ఆటలు: 8-15, 6-15, 9-30.

ప్యారడైజ్ — సికింద్రాబాద్ ఫోన్: 72934 — ఆటలు: 6-15, 9-30.

ఫేమస్ పిక్చర్స్ రిలీజ్.

నేడే చూడండి:

దేవీ ఫిలిమ్స్ వారి:

మురిపించే మువ్వలు

పూర్తి టెక్నికలర్ తెలుగు చిత్రం

నిర్మాత, దర్శకుడు: ఎమ్. వి. రామన్

తా॥ సావిత్రి, జెమినీగణేశన్, కుచలకుమారి. కుమారికమల, సారంగపాణి.

దీపక్ మహల్ — హైద్రాబాద్ — ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

చిత్రా- సికింద్రాబాద్ — ఆటలు: 6-00, 9-30 గం॥

—నవయుగ విడుదల.

4 వ మహత్తర వారం

విజయా వారి:

గుండమ్మ కథ

(తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, సావిత్రి, నాగేశ్వరరావు, జమున, ఎస్. వి. రంగారావు, విజయలక్ష్మి, రమణారెడ్డి, సూర్యకాంతం.

దర్శకత్వం: కె. కామేశ్వరరావు బి. ఏ.

నిర్మాతలు: నాగిరెడ్డి మరియు చక్రపాణి.

ప్రభాత్ - హైద్రాబాద్

అలంకార్ - సికింద్రాబాద్

ఆటలు: 2-45, 6-15, 9-30.

పిక్చర్ టాకీస్ లో

హెచ్చు తరగతు అడ్వాన్సు బుకింగ్.

3 వ వారం:

రామా — వరంగల్ — మోహన్ — నిజామాబాద్

—విజయ విడుదల.

ప్రకటన

మెసర్స్: హిందుస్తాన్ లీవర్ లిమిటెడ్

(ఆహార శాఖ)

వారు హైదరాబాద్ మరియు సికింద్రాబాద్ నగరములలో వారి యొక్క

డాల్డా మరియు లోటస్ వనస్పతులను, శుభ్రపరుచబడిన నూనె, మార్గో, పారిశ్రామిక

మరియు బ్లూ బాండ్ మార్గరీనులను

(టోకు హోల్ సేలు)గా అమ్ముటకు మమ్ములను నియమించివారని తెలుపుటకు సంతసించుచున్నాము.

దారాజీ బ్రదర్స్ & కంపెనీ

62/డి, సరోజినీదేవిరోడ్ సికింద్రాబాద్ ఫోన్ నెం: 72778

హైదరాబాద్ సేల్స్ డిపో — బేగంబజార్ దారాస్తా.

సికింద్రాబాద్ సేల్స్ డిపో — 52/53, మహాత్మాగాంధీ రోడ్.

A. A.

కలిమి లేములు

ప్రేక్షకుల కోరకు అక్షసౌందర్యాన్ని విస్మరించినట్లు నేటి చలనచిత్రాలలో అశ్లీల యోగ్యతలు, అసభ్యసౌందర్యం వాస్తవిక కథాచిత్రావళిని ప్రోత్సహిస్తున్నారు. ఈ సమయంలో వాస్తవిక వర్తమాన సామాజిక సమస్యలూ, సమాజసమ్మతమైన పాత్రలతో నిర్మింపబడిన చిత్రం ఏమాటికో ఒకటి కనిపిస్తుంది. నవతరం ఫిలిమ్స్ (మాయింటో మహాలక్ష్మి ఫేం) వారి "కలిమి లేములు" ఇటువంటి చిత్రమని దృఢంగా చెప్పవచ్చు.

అందు మిత్రుల మధ్య పుండే ప్రేమానుబంధాలూ ఆత్మజ్ఞానగ లక్షణాలూ; సాంద్రగుణ్ణన ప్రకృతులుగల వారి కృతఘ్నత నక్కజిత్తులూ; ఆధునిక యువతీ యువకులలో పెంపొందుతున్న ఆత్మవిశ్వాసం, సహకార సమష్టి చర్యలతో వారు పొందుతున్న విజయాలూ- ఈ త్రివిధ వ్యక్తిత్వాలనూ యీ చిత్రం చూపించుతుంది. ఈ అంశాలతో ప్రస్తుత గ్రామాల సమస్యలనూ. వ్యవసాయ పోషకులనూ సమన్వయించి; నేటి భాగతీయుల సామ్యవాద, సమసమాజవాదధర్మాలను ఉద్బోధించే చిత్రం "కలిమి లేములు."

ఆయా విలక్షణాలను, ఆదర్శాలను ప్రేక్షకుల మనసులపై శాశ్వతంగా ముద్రించడానికి విభిన్న పాత్రలను సృష్టించి, విశేషానుభవంగల నటీనటులద్వారా ప్రదర్శింప జేశారు. ఒక కమ్మరి కుటుంబానికి పెద్దలుగా గుమ్మడి, జి. వరలక్ష్మి - నిజాయితీ బంధుప్రీతి అన్యోన్యాదరాల ఉత్తములుగా నటించారు. మిక్కిలి నేని ధూళిపాళ సాంద్రపూరిత దుర్జనత్వాలకు ప్రతిబింబాలవుతారు.

ఉపాధ్యాయ గుణాలతోపాటు, నిద్రపోతున్న అమాయక గ్రామీణులను ఉత్తేజింపచేసే కథా వాచకుడుగా నాగేశ్వరరావు నటించారు. కృష్ణకుమారి శరవేగంగా మారుతున్న సమాజంలోని విభిన్న ప్రవాహాల ఒరిపిడికి వప్పదే నుడిగుండాలలో నలిగే యువతిగా నటించింది.

రమణారెడ్డి, పద్మనాభం, సురభి బాలసరస్వతి కడుపుబ్బ నవ్వించేపాత్రలను పోషించగా; ప్రభాకరరెడ్డి, పి. ఎస్. ఆర్, లీలావతి, ఝాన్సీ విభిన్న మనస్తత్వాలగల వారుగా నటించారు. హిందీతార మిమా ముంతాజ్ మన తార మకుమారి నృత్యాలు చేశారు.

ప్రఖ్యాత మరాఠీ రచయిత డి. డి. మడ్గుల్‌కర్ కథను తెరకు అనువదించడంలో గోపీచంద్ సంభాషణలు; మల్లాది రామకృష్ణశాస్త్రి, శ్రీశ్రీ, కొసరాజు, ఆరుద్రల పాటలు; అశ్వత్థామ సంగీతం;- తన ప్రతి చిత్రానికీ అవార్డులు పొందడం అలవాటైన రామినీడు దర్శకత్వం వహించి నెలవు చేకూర్చాయి. జగదేవ్ నిర్మించిన ఈ చిత్రాన్ని వాణీఫిలిమ్స్ గురువారం 21వ తేదీన జంట నగరాల్లో విడుదల చేస్తున్నారు.

వరంగల్ జిల్లా నీటి వనరుల సలహాసంఘ సమావేశం

వరంగల్, జూన్ 18

వరంగల్ జిల్లా నీటివనరుల సలహా సంఘ సమావేశం యీ నెల 2వ వారంలో ఇక్కడ కలెక్టరేట్‌లో జిల్లాకలెక్టర్ శ్రీ వి. శ్రీనివాసాచారి అధ్యక్షతన జరిగింది. గత డిసెంబరు 12వ తేదీన జరిగిన సంఘ సమావేశంలో చేసిన నిర్ణయాలపై తీసుకొన్న చర్యలను యీ సమావేశంలో సమీక్షించటం జరిగింది.

ఆనకట్ట స్కీముల అమలుకు పాత్రముఖ్యము నిర్ణయించే విషయంలో యేవిధమైన చర్య తీసుకొన్నదీ వివరిస్తూ వివరాలనివేదికను సంఘ సభ్యులకు అందచేయవలసిందని ఎక్జిక్యూటివ్ యింజనీర్‌కు కలెక్టర్ సూచించారు. దీనివల్ల కమిటీసభ్యులు విషయమును అర్థంచేసుకొనుటకు వీలుంటుందని ఆయన తన సూచనలో పేర్కొన్నారు.

రామప్ప, లక్కవరం, ఘనాపూర్ పాలాల్ వద్ద చెరువుద్వారా కల్పించిన నీటివనరుల వినియోగాల్లో ఆ ప్రాంతాలలోని ఆయకట్టు రైతులకు అందుతున్న నీటిసరఫరాను ఒక నెల రోజులపాటు (1962 మే 12 తేదీ నుంచి మే 31 వ తేదీ వరకు) నిలుపుదల చేయాలన్న అంశాన్ని సమావేశంలో సభ్యులు చర్చించి, యీ విషయం ఆయకట్టుదారుల్లో అందరికీ ముందు తెలియచేయాలని సూచించారు.

మైలారంలో గ్రామ సహాయక శిక్షణ శిబిరం

వర్ధన్నపేట సమితి బ్లాక్ ఆధ్వర్యాన మైలవరగ్రామంలో యీ నెల 11 వ తేదీ నుంచి 18 వ తేదీ వరకు గ్రామసహాయక శిక్షణశిబిరం నిర్వహించబడింది. మైలవరం, సన్నూర్, ముంపిర్యాల్, పోతారెడ్డిపల్లి రాయిపర్తి గ్రామాలకు చెందిన 45 మంది యువకులకు శిబిరంలో వ్యవసాయం, సహకారం పంచాయితీలు మొదలైన అంశాలలోను వ్యవసాయ గ్రూప్‌కు చెందిన తదితర అంశాలలోను శిక్షణ యివ్వబడినది.

బ్లాక్‌అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ఎగ్జిబిషన్ కూడ శిబిరంలో యేర్పాటు చేయబడినది. వర్ధన్నపేట బ్లాక్ అభివృద్ధి శాఖాధికారి శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరం ముగింపురోజున జరిగిన కార్యక్రమాలలో వర్ధన్నపేట సమితి అధ్యక్షులు శ్రీ కె. లక్ష్మీనరసింహారెడ్డి పాల్గొన్నారు.

ఢిల్లీ పబ్లిక్ గ్రంథాలయానికి రూ. 70 వేలు మంజూరు

న్యూఢిల్లీ, జూన్ 18

ఢిల్లీ పబ్లిక్ గ్రంథాలయానికి 1962 63 సంవత్సరానికిగాను ఇచ్చే సహాయక గ్రాంటు కాలూకు మొట్ట మొదటి వాయిదాగాంద కేంద్రవిద్యా మంత్రిత్వశాఖ రూ. 70,000 ల సొమ్ము మంజూరు చేసింది.

జేగంపేట విమానాశ్రయపు లవుంజ్‌లో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యకు స్వాగతమిస్తున్న ప్రముఖులు (కుడినుండి ఎడమకు) విద్యామంత్రి శ్రీ వి. వి. జి. రాజు, పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ మీరహమ్మద్ఖాన్, రాజా వెంకటముత్యంరావు, పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ జి. బ్రహ్మయ్య, ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రభృతులు.

విజయవాడ మాంటిస్సోరి పాఠశాల నూతన భవనానికి 14 వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రారంభోత్సవం జరుపుటకు వచ్చిన వర్తక బాలలు స్వాగతమిస్తున్నట్టి దృశ్యం.

సి. పి. డబ్ల్యు, డి వర్క్‌చార్జ్‌డ్ సిబ్బంది

సగం మందికి ఖాయము ఉద్యోగాలు

న్యూఢిల్లీ, జూన్ 18

కేంద్రపబ్లిక్ పనులశాఖలో వర్క్‌చార్జ్‌డ్ సిబ్బంది శాఖలో సుమారు మరో 28.0 ఉద్యోగాలను ఖాయం చేయాలని కేంద్ర నిర్మాణాలూ, గృహనిర్మాణాలూ, సరఫరా మంత్రిత్వశాఖ నిర్ణయించింది.

దీనితో వర్క్‌చార్జ్‌డ్ సిబ్బందిలో సగంమంది ఖాయపు ఉద్యోగాలతో వుంటారన్న మాట. కేంద్ర పబ్లిక్ పనులశాఖలో వర్క్‌చార్జ్‌డ్ సిబ్బంది మొత్తం సంఖ్య రాబోవు 13,500.

నిజామాబాద్ మున్సిపల్ అధ్యక్షునిపై అవిశ్వాసతీర్మానం త్రోసివేత

ఉపసంహరణతో ప్రతిపాదకుల సంసిద్ధత

(మా విలేఖరి)

నిజామాబాద్, జూన్ 18

నిజామాబాద్ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీ కె. వి. గంగాధర్ పై తేలబడిన అవిశ్వాస తీర్మానం నేడు డిప్యూటీ కలెక్టరు అధ్యక్షతన జరిగిన మున్సిపల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశములో త్రోసివేయబడింది.

మొదట్లో అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించిన 15 గురు కాంగ్రెసు కౌన్సిలర్లు తీర్మానాన్ని ఉపసంహరించుకోడానికి అనుమతి కోరారు. కాని నిబంధనల ప్రకారం ఉపసంహరణకు వీలులేదని డిప్యూటీ కలెక్టర్ తెలిపి తీర్మానాన్ని ఓటుకు పెట్టారు; తీర్మానం వీగిపోయింది.

అవిశ్వాస తీర్మానాన్ని మొత్తము 17 గురు తెచ్చారు. వారిలో ఇద్దరు కమ్యూనిస్టులు.

గతరాత్రి రాష్ట్ర రెవెన్యూమంత్రి శ్రీ మాకల రామచంద్రారెడ్డి అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించిన కౌన్సిలర్ల సమావేశంలో పాల్గొని విభేదాలేవైనా ఉంటే పార్టీ సమావేశాల్లో చర్చించుకోవాలేగాని అవిశ్వాస తీర్మానాలు తేవడం అఖిలపక్షీయం కాదని సలహా ఇచ్చారు. కాంగ్రెసుకు వ్యతిరేకంగా పనిచేసినవారిపై తగుచర్యలు తీసుకోవాలన్న డిమాండును ప్రస్తావించి శ్రీ రామచంద్రారెడ్డి తప్పక చర్యలు గైకొనబడగలవన్నారు. ఈ సమావేశానికి ఎ.పి. సి సి. కార్యదర్శి శ్రీ చొల్కారావు కూడా హాజరయినారు.

గర్భిణీస్త్రీ హత్య

ఆర్మూరు తాలూకా మోర్తాడు గ్రామంలో గత వారంలో ఒక వ్యక్తి గర్భిణిగా ఉన్న తన భార్యను హత్య చేసి పారిపోయాడని తెలుస్తున్నది. ఆతడింకా పట్టుబడలేదు.

నిజామాబాద్ పోలీసుసూపిన్స్‌పెక్టర్ ముగ్గురు తెలు దొంగలను పట్టుకున్నారని కూడా తెలిసింది.

మధ్యప్రదేశ్ గవర్నరుగా శ్రీపటాస్కర్ కొనసాగింపు

న్యూఢిల్లీ, జూన్ 18

మధ్యప్రదేశ్ గవర్నర్ శ్రీ హెచ్. వి. పటాస్కర్ ఐదేళ్ళ పదవీకాలం వ్యవధి పూర్తి అయింది. ఆయనఇంకా కొంతకాలం ఆ పదవిలో ఉంటారని రాష్ట్రపతి భవనంనుండి ప్రకటన వెల్వడింది.

రాష్ట్రోపాధ్యాయ సంఘం నుండి 5 గురి సస్పెన్షన్

అధికార అభ్యర్థిని వ్యతిరేకిస్తూ ప్రత్యర్థిని నిలిపినందున

(మా వి.)

హైదరాబాదు, జూన్ 18

రాష్ట్రోపాధ్యాయ సంఘం ఉపాధ్యక్షులు శ్రీ. కె. రామచంద్రారెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు శ్రీ జి. ముత్తారెడ్డి, కార్యదర్శి శ్రీ పి. లక్ష్మారెడ్డి నల్గొండజిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ కె. రామవరెడ్డి వరంగల్ జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ వి. సుబ్బారావు రాష్ట్రోపాధ్యాయసంఘంనుండి సస్పెండు చేయబడ్డారని తెలుస్తున్నది.

శాసన మండలి తెలంగాణ జిల్లాల ఉపాధ్యాయ నియోజక వర్గమునుండి అధికార అభ్యర్థిగా నిలుపబడిన శ్రీ వి. నరసింగరావును వీరు వ్యతిరేకిస్తూ శ్రీ సుందరరామారావును ప్రత్యర్థిగా నిలిపారు. ఈ క్రమశిక్షణ రాష్ట్రోపాధ్యాయ సంఘ అధ్యక్షులు శ్రీ రామచంద్రసింగు వారిని సస్పెండు చేసినట్లు సంఘకార్యదర్శి ఒకరు తెలిపారు.

శ్రీ నరసింగరావు అభ్యర్థిత్వాన్ని బలపరచాలనిందిగా ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తూ అధ్యక్షులు శ్రీ లాంచంద్ర సి. గు. ప్రధాన కార్యదర్శి వామనరావు అంజుట్టి ఉపాధ్యక్షులు శ్రీ సి. రామయ్య, ఎం-ఎల్-సి- శ్రీ రాఘవాచారి జిల్లాల్లో పర్యటించివచ్చారు. ఒక్క నల్గొండజిల్లాలోమినహా ఖమ్మం, వరంగల్, ఆదిలాబాదు, నిజామాబాదు కరీంనగర్ జిల్లాలలో అధికార అభ్యర్థినే బలపరచడానికి ఉపాధ్యాయులు నిర్ణయించుకున్న వాతావరణం కనిపిస్తున్నట్లు కూడా ఒక కార్యకర్త వివరించారు.

జూన్ 19, 20, 21 తేదీలు

సా॥ 2-30 గం.

మ్యాట్నీలు.

ఉత్తమ ఇల్లాలు

(తెలుగు)

తా॥ సావిత్రి, జెమినీగణేశన్.

కమల్ టాకీస్

చాదర్‌ఘాట్

ఫోన్ నెం: 5886.

1,20వేల పురుషులు స్త్రీలకు దాసులు

హేంబర్గ్ (డాడ్) జూన్ 18

హేంబర్గ్ మహా నగరంలో వాణిజ్య సంస్థల్లోను పెద్ద పెద్ద కంపెనీలలోను సుమారు 20,000 మంది మహిళలు పని చేస్తున్నారు. వారికిందనే సుమారు 1,20,000మంది పురుషులు పని చేస్తుచున్నారు. పశ్చిమ జర్మనీలో వాణిజ్య పారిశ్రామిక సంస్థల్లో ఉన్న ఉద్యోగాలలో స్త్రీలుపని చేయడానికి ఇదే తార్కాణం. స్త్రీలు ఆడవారికి సంబంధించిన వస్తాది వ్యాపారాల్లోనే గాక భవన నిర్మాణంవంటి భారీ కార్య రంగాల్లోకూడా పని చేస్తున్నారు. అయితే చాల మంది స్త్రీలు మధ్యమ తరగతికి చెందిన కనులను మగవారితో సమానంగా నిర్వహిస్తున్నారు.

మరో ఐదు శాసన మండలి ఫలితాలు

మొత్తం 11 స్థానికాధికారుల నియోజకవర్గాలనుండి వెల్లడి

హైదరాబాద్, జూన్ 18

స్థానికాధికారుల నియోజకవర్గాల నుండి రాష్ట్ర శాసన మండలికి ఖాళీ కావలసి ఉన్న 11 స్థానాలలో ఇప్పటికి 9 స్థానాలఫలితాలు వెల్లడైనాయి. నేడు తెలిసిన మూడు ఫలితాల వివరాలు ఇవి:

కడప జిల్లా నుండి స్వతంత్రఅభ్యర్థి శ్రీ గుండా రాములు, శ్రీకాకుళం ద్విసభ్య నియోజకవర్గంనుండిస్వతంత్ర అభ్యర్థి బొడ్డేపల్లి నారాయణమూర్తి, కాంగ్రెసు అభ్యర్థి శ్రీ టి రామమూర్తి.

విజయనగరం స్థానికాధికారుల ద్విసభ్య నియోజకవర్గంనుండి కూడా విజయనగరం మున్సిపల్ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ అప్పన్నదొర కమ్యూనిస్టు వ్యతిరేక శ్రీ పి. సన్యాసిరావును ఓడించారు. రెండోస్థానానికి శ్రీ ఎన్. వి. గంగరాజు స్వతంత్రపార్టీ ప్రత్యర్థి శ్రీ పెంటపోట శ్రీరాములునాయుడును ఓడించారు.

హైదరాబాదు పూనాగ్రూప్ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది సంఘ కార్యవర్గం

హైదరాబాద్, జూన్ 18

ఈ నెల 15 16 తేదీలలో జరిగిన హైదరాబాద్ పూనాగ్రూప్‌కు చెందిన సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగుల సంఘ 9వ వార్షిక మహాసభలో సంస్థగూర్చిన కార్యవర్గానికి యీ క్రింది వారు యెన్నికైనారు.

అధ్యక్ష ఉపాధ్యక్షులు శ్రీయుతులు ఎ. మార్తాండరావు, కే. బాలయ్య, ప్రధాన సంయుక్త కార్యదర్శులు శ్రీయుతులు ఎసుంద్రరావు, ఎస్. ఆర్. కృష్ణన్ డి. డి. దండావతే ఎ. రామచంద్రర్. కోశాధికారి శ్రీ సి. రామచంద్రరావు.

జాతీయ ప్రయోగశాలల డైరెక్టర్ల సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 18

జాతీయ ప్రయోగశాలల, సహకార పరిశోధన సంస్థల డైరెక్టర్ల సమావేశం హైదరాబాదులో జూలై 18వ తేదీనుంచి ప్రారంభమవుతుంది. యీ సమావేశం మూడు రోజుల పాటు జరుగుతుంది. శాస్త్ర పారిశ్రామిక పరిశోధనశాఖ డైరెక్టర్- జనరల్ ప్రొఫెసర్ ఎమ్ ఎస్- థాకర్ ఈసమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

ప్రస్తుతం దేశంలో 27 జాతీయ ప్రయోగశాలలు ఉన్నాయి-

డంకన్ సాండిస్‌తో గాల్‌బ్రెయిత్ భేటీ

న్యూఢిల్లీ జూన్ 18

అమెరికా రాయబారి ప్రొఫెసర్ గాల్‌బ్రెయిత్ బ్రిటన్ కామన్వెల్త్ కార్యదర్శి డంకన్ సాండిస్‌ను నేడు కలిశారు. భారతదేశము రష్యానుండి ఎం ఐ జి లను కొను విషయమై వీరిద్దరు చర్చించారని తెలిసింది.

అశోక్, జనపథ్ హోటళ్లు

గత యేడాది 29 లక్షుల లాభం

న్యూఢిల్లీ, జూన్ 19

న్యూఢిల్లీలో భారత ప్రభుత్వ అజమాయిషీ కిందఉన్న అశోకా హోటల్సు లిమిటెడ్, హోటల్ జనపథ్‌ల వల్ల గత ఆర్థిక సంవత్సరంలో రూ. 20,19,620లు లాభం వచ్చింది. ఈ మొత్తం 1959 6 లో వచ్చిన లాభంకంటె రు. 17,25 911 లు ఎక్కువ. ఈ హోటళ్ళలో మద్యపానీయాలు సేవించవచ్చు అయితే పబ్లిక్ గదులలో మాత్రం సేవించరాదు-

ఈ విషయము రాజ్యసభలో కేంద్ర నిర్మాణాలు, గృహాలు సరఫరాలశాఖ మంత్రి శ్రీ మెహర్‌చంద్ ఖన్నా ఒక ప్రశ్నకులిఖిత సమాధానములో తెలియజేశారు-

ఫిల్ముల అమ్మకం ద్వారా ఆదాయం

లాభంఆశించనివిద్రదర్శనకు ఫిల్ముల అమ్మకంవల్ల ఫిల్ముశాఖకు 1961-62వ సంవత్సరంలో రూ. 15 69లక్షల వరకు ఆదాయం వచ్చిందని రాజ్యసభలో రేడియో సమాచార శాఖ ఉపమంత్రి శ్రీ శామ్‌నాథ్ లిఖిత సమాధానం ఇస్తూ తెలియజేశారు-

విరాళం పద్ధతి ఆరోగ్యసేవా పథకం విస్తరణ

మరికొంత మంది ప్రభుత్వోద్యోగులకు, కొంతవరకు ప్రభుత్వ అజమాయిషీగల కొన్ని ఇతర సంస్థలకు విరాళం పద్ధతి ఆరోగ్యసేవా పథకాన్ని విస్తరింప చెయ్యడానికి ఒక కార్యక్రమము రూపొందించబడిందని లోక్‌సభలో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రిణి డాక్టర్ సుశీలానయ్యర్ ఒక ప్రశ్నకు లిఖిత సమాధానంలో తెలియజేశారు. ప్రస్తుతము 42 ఔషధాలయాలున్నాయి. ఇవికాక 2 సంచార ఔషధాలయాలున్నాయి. వీటిలో 81 మంది నిపుణులతోసహా సుమారు 210 వైద్యాధికారులు పనిచేస్తున్నారు. వీటిమూలముగా 4 89,000 మందికి ప్రయోజనం కలుగుతోంది

జాలార్‌పేటప్యాసింజర్ ప్రమాదం

నాల్గు పార్సిల్ వ్యాన్‌లు పట్టాలు తొలిగాయట

మద్రాసు జూన్ 18

ఇక్కడికి 14 మైళ్ళ దూరాన అంబత్తూర్ స్టేషన్ వద్ద మద్రాసు - అర్కోణం జంట రైలు మార్గం సెక్షన్‌లో జాలార్‌పేట ప్యాసింజెరుకు తగిలించబడిన నాల్గుపార్సిల్ వ్యాన్‌లు పట్టాలు తొలిగాయి.

ఎవరికీ ప్రాణనష్టం కలుగలేదుగాని రైలుమార్గం బాగా దెబ్బతిన్నది.

105 మంది ప్రభుత్వోద్యోగులపై విచారణ

న్యూఢిల్లీ, జూన్ 18

ప్రత్యేక పోలీసుశాఖ కృషి ఫలితంగాం గత ఏప్రిల్‌లో పందొమ్మిది మంది గెజిటెడు ఉద్యోగులతో సహా 105 మంది ప్రభుత్వోద్యోగులపై బహిరంగ విచారణలు ప్రారంభమైనాయి. గజిటెడు ఉద్యోగులలో ఒకకమిషన్లు ఆఫీసరు, రక్షణశాఖకు చెందిన యిద్దరూ, కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖకు చెందిన ఐదుగురూ, గనులు ఇంధన వ్యవహారాల మంత్రిత్వశాఖకు చెందిన నలుగురూ, కేంద్ర పునరావాస శాఖకుచెందిన ముగ్గురూ, రైల్వేశాఖకు చెందిన ఇద్దరూ, వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖ, సమాజ విశ్వాస సహకార మంత్రిత్వశాఖకు చెందిన తెరొకరూ వున్నారు.

సమీక్షా నెలలో ఒక గెజిటెడు ఉద్యోగితో సహా 9 మంది ప్రభుత్వోద్యోగులు, అర్హురుప్రయి పేటువ్యక్తులకు మూడేళ్ల పంకూ శిక్ష. మొత్తం రు. 19125 జరిమానాలు విధించారు.

లంచగొండితనం, అవినీతి, మోసం, దుర్వ్యవహారణ నేరాలకు 16 మంది ప్రభుత్వోద్యోగులపై విచారణ పూర్తిచేసి ప్రాసిక్యూషను దాఖలు చేశారు. ఐదుగురు గెజిటెడు ఉద్యోగులతోసహా 69గురు ప్రభుత్వోద్యోగులకు వారివారి శాఖల ద్వారా చర్యతీసుకున్నారు. ఐదుగురిని బర్తరఫ్ చేశారు. ఎనిమిదిమందిని సర్వీసు నుంచి తొలగించారు ఇద్దరిని బలవంతంగా రిటైరు చేయించారు మిగతా వారిని యితరరకంగా శిక్షించారు. ఐదుగురు గెజిటెడు ఉద్యోగులతోసహా 76 మంది ప్రభుత్వోద్యోగుల అవినీతి, లంచగొండితనం నేరాలకు చర్యతీసుకోవలసిందిగా కోరుతూ వారివారి ప్రభుత్వశాఖలను కోరడం జరిగింది.

కేరళ పాఠశాలల సమస్యా పరిష్కారం మిశ్రమప్రభుత్వ స్థిరత

త్రివేంద్రం, జూన్ 18

కేరళ మిశ్రమ ప్రభుత్వానికి క్లిష్టతను తెచ్చిపెట్టిన పాఠశాలల సమస్యనేడు రెండున్నర గంటలపాటు కేరళ మంత్రివర్గం సమావేశమైన పిమ్మట పరిష్కారమైంది.

కాంగ్రెసు డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్ విలేఖరులతో మాట్లాడుతూ సమస్యతీరిందనీ ప్రయివేటు లోయర్ ప్రయిమరీ పాఠశాలల ఏర్పాటుకు ప్రకటనలు మంజూరీలు వెంటనే సాగుతాయనీ కాని పాఠశాలలు మాత్రం యీయేడుకాక వచ్చేయేడు ఏర్పాటవుతాయనీ చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ పట్టంతాను పిళ్ళైకూడా యీవిషయం ప్రకటిస్తూ మిశ్రమ మంత్రివర్గం కొనసాగుతుందనీ అది భగ్నమవుతుందని కొన్న వారికి నిరాశేమిగిలిందనీ అన్నారు.

16 సంయుక్త వారం



కమల్ హైదరాబాద్ — రాజేశ్వర్ నిజాంబాబాద్

ఆటలు: 6-00, 9-30.

శ్రీ నివాస్ వరంగల్ — అశోక్ నిజామాబాదు

శ్రీ ఫిల్మ్స్ విడుదల.

నేటి భారతదేశానికి వేగుచుక్క-

— పండిత నెహ్రూ!

ఆయన "సోషలిస్టు" ఆశయములను వేనోళ్ళ ప్రబోధించే తెలుగు చిత్రం—

ఈ గురువారం 21-6-62 నుండి

సాగర్- హైదరాబాద్ అజంతా- సికింద్రాబాద్

21 న రెండు థియేటర్లలో 3 ఆటలు: 3-05, 6-30, 9-30.

శుక్ర, శని, ఆది (22, 23, 24) సాగర్‌లో 4 ఆటలు: 11-00, 3-30, 6-00, 9-30 గం.

అజంతాలో రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30 గం.

* తారాగణం * నాగేశ్వరరావు, కృష్ణకుమారి, గుమ్మడి, జి. వరలక్ష్మి, రమణారెడ్డి, సురభి బాలసరస్వతి, పద్మనాభం, ప్రభాకరరెడ్డి, బాలకృష్ణ మొ॥

హిందీతార:- "మిమూముంతాజ్" ప్రత్యేక నృత్యాలు.

ఇంకా లక్ష్మి- వరంగల్ ప్రభాత్- ఖమ్మంమెట్ లలోకూడా.

—వాణి రిలీజ్.

22-6-62 న గొప్ప విడుదల

శ్రావ్యమైన సంగీతం, సొంపైన నృత్యములుగల పౌరాణిక చిత్రం

వినోద్ ఫిల్మ్స్

నాగ్ దేవత

వాగ్వరం విని ఆనందించండి

దర్శకత్వం: శాంతిలాల్ సోని — సంగీతం: ఎస్. ఎన్. త్రిపాఠి

తా: అంజలిదేవి, మహిపాల్, శశికళ, బి. ఎమ్. వ్యాస్, నిరంజనశర్మ, లీలాచిట్నిస్.

నౌరంగ్- (పూర్తిఏర్‌కండిషన్డు) హైదరాబాద్

శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.

—ఉషా ఫిల్మ్స్ విడుదల.

Edited Printed and Published by N Narotham Reddy M.A. for the Golkonda Publication Ltd Golkonda Press Printing Hyderabad (A P).